సూర్య
www.suryaa.com
# విలేకరులు కావలెను
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ..
అశ్వారావుపేట టౌన్, అశ్వారావుపేట రూరల్, పినపాక, దుమ్ముగూడెం, మణుగూరు టౌన్, పాల్వంచ రూరల్
నోట్ : అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
జిల్లా బ్యూరో ఇంచార్జ్ మహమ్మద్ షఫీ, సెల్ : 9704743255

సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




బుధవారం 5, మార్చి 2025 8 పేజీలు



# మీ మనోధైర్యం మీరే అలవార్చుకోవాలి....!

- పరీక్షల వేళ పొరపాట్లు చేయకూడదు
- పోటీతత్వం సహజమే
- నిరాశ నిస్పృహలకు చోటివద్దు
- తల్లిదండ్రులు తీస్కోవాల్సిన జాగ్రత్తలు

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)- పరీక్ష సమయంలో విద్యార్థులు మానసికంగా దృడంగా ఉండాలి. పెరుగుతున్న పోటీతత్వం వారిని ఒత్తిడికి గురిచేస్తోంది. ఆ మాటకొస్తే విద్యార్థులే కాదు ప్రతి ఒక్కరు ఒక్కో విధమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఈ సమయాల్లో విద్యార్థి, విద్యార్థిని వీలైనంత వరకు చరవాణులకు దూరంగా ఉండాలి. మానసిక ఆందోళన కలిగించే వీడియోలు చూడకపోవడం మంచింది. గతం వదిలేయాలి. భవిష్యత్తు గురించి ఆందోళనకు చెందడం మాని, వర్తమానాన్ని సద్వినియోగం చేసుకోవాలి. కృతజ్ఞతా గుణాన్ని పెంపొందించుకోవాలి. అహాన్ని వదిలేయాలి. బాధ, ఇబ్బందికర పరిస్థితులు ఎల్లకాలం ఉండవు అనుకుంటూ కొన్నిటికి కాలమే పరిష్కారం చూపుతుందని నమ్మాలి. ఇబ్బందికర పరిస్థితులను సంతోషంగా ఎదుర్కోవడం వల్ల మిమ్మల్ని మీరు మరింత బలంగా రూపొందించుకోవచ్చన,పరీక్ష సమయాల్లో మెడిటేషన్ చేయడం ద్వారా మెదడుకు ఉపశమనం అందుతుందని తద్వారా మీ మనోధైర్యం మీరే అలవార్చుకోవాలి అంటున్నారు నిపుణులు.

వివరాలు 2 లో..



# నేడే ఇంటర్ పరీక్షలు

- జిల్లాలో 36 పరీక్ష కేంద్రాలు
- పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందు కేంద్రాలకు చేరుకోవాలి
- గ్రేస్ పీరియడ్ ఐదు నిమిషాలు మాత్రమే
- ప్రధమ సంవత్సరం 9,255 మంది, ద్వితీయ సంవత్సరం 10,003 హాజరు కానున్న విద్యార్థులు

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)- తెలంగాణ వ్యాప్తంగా మార్చి 5 నుండి 25 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్ (ఐపఈ)-2025 కు సుమారు 10 లక్షల మంది విద్యార్థులు హాజరు కానున్నారు. పరీక్ష ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనుంది. విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందు 8:45 గంటలకు కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. 2వ పేజీలో...





# మిర్చి కొనుగోళ్లలో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- మార్కెట్‌లో జరుగుతున్న కొనుగోళ్ల జాప్యంపై ఆగ్రహం...
- మిర్చిని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని అధికారులకు అదేశాలు
- ఖమ్మం మిర్చి యార్డును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

2లో

ఖమ్మం, మార్చి -04 : నాణ్యమైన మిర్చికి ధర తగ్గించి, మిర్చి కొనుగోలు విషయమై రైతులను ట్రేడర్లు మోసం చేస్తే ఏమాత్రం ఉపేక్షించకుండా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ హెచ్చరించారు. నాణ్యత మేరకు మిర్చికి ధర రావడం లేదని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో మిర్చి మార్కెట్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిర్చి యార్డును కలియతిరిగి కొనుగోళ్ళను పరిశీలించారు. గిట్టుబాటు ధరకే మిర్చి కొనుగోలు చేయాలని వ్యాపారులకు కలెక్టర్ సూచించారు.



# రౌడీ షీటర్‌తో పాటు మరో వ్యక్తి అరెస్టు

వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న రౌడీషిటర్ నవీన్, మరోవ్యక్తి అరెస్ట్:

ఖమ్మం టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ

ఖమ్మం, సూర్య టౌన్ న్యూస్ : గత కొంత కాలంగా నగరంలో పలు నేరాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న రౌడీ షీటర్ ముద్ధంగుల నవీన్(29) తో పాటు పాత నేరస్తుడు మంజుల విజయ్ కుమార్ (27) లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. విజబుల్ పోలీసింగ్ లో భాగంగా సోమవారం బిఆర్ఎస్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎన్ఎస్పీ కాలనీలో ఎస్సై రామారావు ఆధ్వర్యంలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులను చూసి అనుమానాస్పదంగా పారిపోతున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని విచారించగా 2వ పేజీలో...



7లో

# జర్నలిస్టులకు రక్షణ ఏది -?



## విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

2లో

# నేడే ఇంటర్ పరీక్షలు

మొదటి పేజీ తరువాయి

విద్యార్థులకు ఐదు నిమిషాల గ్రేస్ పీరియడ్ మాత్రమే అనుమతించబడుతుంది, అందువల్ల పరీక్ష హాలులోకి ఉదయం 8:50 గంటలకు మాత్రమే ప్రవేశం పరిమితం చేయబడింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. మొదటి సంవత్సరం నుండి 9,255 మంది, రెండవ సంవత్సరం నుండి 10,003 హాజరుకానున్నారు. జిల్లాల్లో పరీక్షను పర్యవేక్షించడానికి జిల్లా స్థాయిలో జిల్లా పరీక్షా కమిటీ ఏర్పాటు చేయబడింది. ప్రతి జిల్లాకు జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా జిల్లా స్థాయి ఉన్నత స్థాయి కమిటీని కూడా ఏర్పాటు చేశారు. కొన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసింది. పరీక్షను సమయాన్ని సులభతరం చేయడానికి ఆర్టీసీ , విద్యుత్ శాఖ, జిల్లా ఆరోగ్య శాఖ, పోలీసు, రెవెన్యూ శాఖతో సహా వివిధ విభాగాలను ప్రభుత్వం రంగంలోకి దించారు.

## విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-** నేటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షలను ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష కేంద్రాల వద్దకు సకాలంలో చేరుకోవాలని సూచించారు.జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 9255 మంది విద్యార్థులు మరియు రెండవ సంవత్సరంలో 10003 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో మొత్తం 36 పరీక్ష కేంద్రాల లో పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని, ఈ సంవత్సరం కొత్తగా ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల కొత్తగూడెంలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు గాను చీఫ్ సూపరింటెంట్ అధికారులు 36 మంది అడిషనల్ చీఫ్ సూపరింటెంట్లు 13 మంది, డిపార్ట్మెంట్ అధికారులు 36 మంది, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు మూడు, కస్టోడియన్ అధికారులు 5 గురు, ఇన్విజిలేటర్లు 550 మంది మరియు 2 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు వైద్య సహాయం అందించడానికి గాను 72 మంది ఏఎన్ఎం లను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.విద్యార్థినీ విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# రౌడీ షీటర్‌తో పాటు మరో వ్యక్తి అరెస్టు

మొదటి పేజీ తరువాయి

ద్వారక నగర్ ప్రాంతానికి చెందిన పాత నిందుతులు ముద్దంగుల నవీన్, మంజుల విజయ్ కుమార్‌గా గుర్తించి అరెస్ట్ చేసినట్లు వివరాలు తెలిపారు. గత నెల 9 న ఎన్ఎస్పీ కాలనీలో స్కూటీపై వెళుతున్న వ్యక్తిని ఆపి బెదిరించి బ్యాగ్‌లో వున్న 30,000/- రూపా యలు లాక్కొని పారిపోయారని, అదేవిధంగా ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కవి రాజు నగర్‌లో గత నెల 14వ తేదీ అర్ధరాత్రి మోటార్ సైకిల్ పై వెళ్తున్న వ్యక్తి కళ్ళల్లో కారం చల్లి బ్యాగు లాక్కొనటానికి ప్రయత్నించగా అతను ప్రతిఘటించడంతో వీరిద్దరూ పారి పోయినారని పోలీసుల విచారణలో నిందుతులు వెల్లడించారని తెలిపారు. ఎవరైనా మోటా ర్ సైకిల్ మీద బ్యాగులల్లో డబ్బులు తీసుకు వెళ్తున్న వారిని గమనించి వారిని అడ్డగించి డబ్బులు లాక్కోవడానికి ప్రయత్నిస్తూ ఉంటారని అన్నారు.ఈ కేసులోని మొదటి వ్యక్తి అయినా నవీన్ ఖమ్మంలో గతకొన్ని సంవత్సరాల నుంచి రోడ్లపై గొడవలు చేస్తూ సెటిల్మెం ట్లు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ అనేక కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని, అలాగే రెండు హత్యయత్నంతో పాటు సుమారుగా 10 కేసులలో నిందుతుడుగా వుండి జైలుకు పోయి బెయిల్ పై వచ్చినట్లు తెలిపారు. ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో రౌడీషీట్ కూడా ఉందని పెర్కొన్నారు. మరో నిందుతుడు మంజుల విజయ్ కుమార్ పై 2021 సంవత్సరంలో ఖమ్మం అర్బన్ పోలీసులలో గంజాయి కేసు కూడా ఉందని తెలిపారు. వీరి నుండి ఒక స్కూటీని సెల్ ఫోన్ స్వాధీనపరచుకోవడం జరిగిందని తెలిపారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం పట్ల పీఆర్ టీయూ సంబురాలు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్ టీయూ సంఘ అధికార అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి భారీ మెజారిటీతో ఘన విజయం సాధించిన సందర్భంగా టేకులపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఉపాధ్యాయులకు మంగళవారం మిఠాయి పంచుతూ విజయోత్సవాలు సంబరాలు జరుపుకున్నారు. శ్రీపాల్ రెడ్డిని గెలిపించినందుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చే విధంగా కృషి చేస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజయనిర్మల, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి మోతిలాల్, బి రమేష్ బాబు, జిల్లా నాయకులు టి బాలాజీ, డిపన్నలాల్, శివాలాల్, శంకర్, సైదులు, నాగలక్ష్మి, మురళి ధర్రావు, వెంకట్ రెడ్డి, స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

# మీ మనోధైర్యం మీరే అలవార్చుకోవాలి....!

మొదటి పేజీ తరువాయి

అంతే కాకుండా పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రులపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. పరీక్ష సమయాల్లో తల్లిదండ్రులు వారితో ప్రేమగా మెలగాలి అంటున్నారు మనసిక నిపుణులు. చాలా వరకు పిల్లలు పరీక్ష సమయాల్లో ఎక్కువగా ఒత్తిడికి లోనవ్వడం జరుగు తుంది. సమాధానాలు తెలిసిన వారిలో ఉన్న భయం రాయలేని స్థితికి చేరుస్తుంది ఇలాంటప్పుడే వారు ఆత్మవిశ్వాసం తో పోటీని తట్టుకోవాలి. పరీక్షల సమయంలో పిల్లలతో తల్లిదండ్రులు స్నేహ పూర్వకంగా మెదగాలని, ఆలోచనలు, వారి అవసరాలు, ఇష్టాలు పంచుకునే వాతావరణాన్ని తల్లిదండ్రులు కల్పించాలి. వారి ఇష్టాలను తెలుసుకొని ప్రోత్సహిస్తూ ఉండాలి.ప్రతి విషయాన్ని పిల్లలు సొంతంగా తెలుసుకునే విధంగా ప్రోత్సహించాలని నిపుణు లు చెబుతున్నారు. దీంతో ఏదైనా పని చేసినప్పుడు దాని ఫలితం ఎలా ఉంటుందో అనుభవపూరకంగా తెలుసుకుంటారు. మరోసారి ఆ పనిని ఎలా పూర్తి చేయాలో ఆలోచించు కోగలుగు తారు. ఆ పనిని చేయగలిగే ఆత్మస్థైర్యం పెరుగుతుంది. పిల్లలు ఏదైనా తప్పు చేసినా లేదా అబద్దాలు చెప్తే వాళ్ల మీద అరవటం, తిట్టడం, కొట్టడం చేయకూడదంటున్నారు నిపుణులు. ఇలా చేయడంతో పిల్లలు మీ దగ్గర అన్ని విషయాలు మాట్లాడేందుకు భయపడతారని చెబుతున్నారు.పిల్లలు ఏఏ విషయాల్లో భయపడుతున్నారో గమనించాలి. అందుకోసం వారితో ప్రేమగా మాట్లాడండి. వాళ్ల భయానికి కారణం ఏంటో తెలుసుకోవాలి. అప్పుడు వారికి అర్థమయ్యే విధంగా పరిస్థితిని వివరించి చెప్పాలని నిపుణులు సూచిస్తున్నారు. మార్కుల విషయం, వ్యక్తిత్వం విషయంలోనైనా ఇతర పిల్లలతో మీ పిల్లలను పోల్చకూడ దంటున్నారు నిపుణులు. ఇలా చేస్తే పిల్లల ఆత్మస్థైర్యం దెబ్బతింటుందని చెబుతున్నారు. ఒకవేళ మీ పిల్లల పద్ధతి బాగలేదంటే వారితో కూర్చుని మాట్లాడండాలని ఎందుకు అలా ప్రవర్తిస్తున్నారో అడిగి తెలుసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మీ పిల్లలకు మీరు ఏదైనా విషయంలోనైనా 'నో' చెప్పినపుడు ఎందుకు వద్దంటున్నారో వాళ్లకు అర్థం అయ్యేలా వివరంగా చెప్పాలని నిపుణులు సూచిస్తున్నారు. పిల్లలు ఏం చేసినా మీ మాట వినడం లేదంటే వెంటనే పిల్లల మానసిక వైద్య నిపుణుల దగ్గరకు తీసుకెళ్లాలని నిపుణులు సూచిస్తున్నారు.ప్రతి బాలుడు, బాలికలోని విశిష్ట ప్రతిభా పాటవాలను గుర్తించి, వాటి వికాసానికి సహాయ పడవలసిన బాధ్యత సొంత కుటుంబ సభ్యులదే. అప్పుడే ఏ ఒక్కరూ తాము నిర్లక్ష్యానికి గురవుతున్నామనే భావానికి, ఒంటరి వారమైపో యామన్న ఆవేదనకులోను కారు. ప్రతి వ్యక్తి కేవలం తన కోసమే గాక, సమాజం కోసం కూడా పని చేయాలి. అప్పుడే విశాల సమూ హాలలో భాగస్వామి కాగలుగుతారు. అందరి కోసం ఒక్కడు నిలబ డాలి, ఒక్కడి కోసం అందరూ నిలబడాలి. మన కాలం సృష్టిస్తున్న ఒత్తిళ్లు, ఆందోళనలు అధిగమించేందుకు అదే ఉత్తమ మార్గం.

# మిర్చి కొనుగోళ్లలో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు





మొదటి పేజీ తరువాయి

తేమశాతం కోసం మిరపకాయలు పట్టుకుని నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, సరుకు బాగానే ఉన్నా తక్కువ ధర చెల్లిస్తున్నందుకు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యతను వ్యాపారులు ఎలా నిర్ధారిస్తారని అధికారులను ప్రశ్నించారు. మార్కెట్‌కు వచ్చిన కలెక్టర్ తో మిర్చి రైతులు, మిర్చి ధరలు గణనీయంగా తగ్గిస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. జెండా పాటకు వేలం వ్యత్యాసంతో వ్యాపారులు మిర్చి కొనుగోళ్లు చేస్తున్నారు. దీంతో చాలా నష్టాలు వస్తున్నాయని రైతులు తెలిపారు. రైతులతో మాట్లాడిన కలెక్టర్ వారికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిర్చి కొనుగోళ్లలో జాప్యం చేయకూడదని, అన్నదాతలకు వెంటనే చెల్లింపులు చేయాలని వ్యాపారులకు అన్నారు. మిర్చి పంట కొనుగోళ్లు సాగుతున్న తీరుపై, జెండా పాటకు, రైతుకు దక్కే ధరకు పొంతన లేదని, రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదంటూ అధికారులను హెచ్చరించారు.



నాణ్యత పేరుతో రైతులను ఖరీదుదారులు నష్ట పరిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. వారి లైసెన్సులను కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రతి బస్తా కొనుగోలు అయ్యే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ విషయంలో రైతులెవరూ ఆందోళన చెందవద్దని ధైర్యపరిచారు. రైతులకు ఇబ్బంది కలిగించే చర్యలు ఏవరు చేసిన ఉపేక్షించబోమని అన్నారు. అన్నదాతలకు న్యాయం జరిగేలా అధికారులు వారికి అండగా ఉండాలని ఆదేశించారు. ఖమ్మం మార్కెట్ లో రైతులకు గిట్టుబాటు ధర అందేలా నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు. వ్యాపార లావాదేవీలను, సరుకు నాణ్యతను మార్కెట్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. ఇతర శాఖలను సమన్వయం చేసుకుని, రైతుకు సరైన ధర లభించేలా చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

### నిందితుడి నుంచి 500 గ్రాములు గంజాయి స్వాధీనం



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-** గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అదుపులో తీసుకుని కేసు నమోదు చేసినట్లుగా చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ శివరామకృష్ణ వివరాలు వెల్లడించారు. జిల్లా ఎస్పీ కొత్తగూడెం డిఎస్పి, జూలూరుపాడు సిఐ ఆదేశాల మేరకు చంద్రుగొండ వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది. అదే సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు ఓ వ్యక్తి గంజాయి రవాణా చేస్తున్నట్లు సమాచారం అందడంతో వెంటనే క్లూస్ టీం, పోలీస్ సిబ్బంది, విస్తృతంగా వాహన తనిఖీ నిర్వహిస్తుండగా ఓ పల్సర్ వాహనంపై చంద్రుగొండ గ్రామానికి చెందిన వెంకటేష్ అనే వ్యక్తి అనుమానస్పదంగా రావడంతో అతని విచారించగా అతని వద్ద 500 గ్రాముల గంజాయిని గుర్తించడం జరిగిందన్నారు. వెంటనే అతడిని అదుపులో తీసుకొని, అతని వద్ద నుంచి 500 గ్రాముల గంజాయి, సెల్ ఫోన్, పల్సర్ వాహనం, స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నిషేధించిన గంజాయిని రవాణా చేసిన, విక్రయించిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మీ ప్రాంతాల్లో ఎవరైనా సంఘవిద్రోహక చర్యలకు పాల్పడితే వెంటనే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాచలం మండల మాల మహానాడు మహిళా అధ్యక్షురాలు తుమ్మల రాణి - కార్యదర్శి కుందమల్ల సంధ్య నియామకం



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పూల రవీందర్ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లడి పౌలురాజు భద్రాచలం మండల మహిళ అధ్యక్షురాలుగా తుమ్మల రాణి, కార్యదర్శిగా కుందమల్ల సంధ్య కు నియామక పత్రం అందజేశారు.మంగళవారం భద్రాచలం పట్టణంలో ఏర్పాటుచేసిన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశమునకు ఆ సంఘం జనరల్ సెక్రెటరీ అల్లాడి పౌలు రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునర్ పరిశీలించాలని, ఎస్సీ వర్గీకరణ చేయడం వలన మాలలకు ఎక్కువ అన్యాయం జరుగుతుందని అన్నారు.ఆనాడు మాలలు తిని తినక వారి పిల్లల్ని ఉన్నత చదువులు చదివించడం నేరమా అని ప్రశ్నించారు.మాలలు ఎక్కువ ఫలాలు అందుకుంటున్నారని ఆరోపించడం సరైనది కాదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ అధ్యక్షురాలు పుష్పలత ,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు గంధం కల్పన,దేగల వెంకటమ్మ,తుమ్మల విజయ, బట్టు లక్ష్మి,అల్లడి జయ,దేగల భారతి,గంజి సరోజిని,నిట్ట ఆదిలక్ష్మి, బట్టు జోష్న,జెట్టి సరోజిని,దొబ్బల కళావతి, మడకం పద్మ, దుప్పల దుర్గాభవాని,ఎర్ర పోతుల నరసమ్మ,దాసరి సామ్రాజ్యం,బట్టు కుమార్, అల్లడి వెంకటేశ్వర్లు,తుమ్మల కృష్ణ,కుందమల్ల రమేష్ పుట్టి శ్రీనివాసరావు పిల్లి రవివర్మ పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ బూర్గంపాడు మండల అధ్యక్షులు పిల్లి లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ నేత ముద్రగడ వంశీ పుట్టినరోజు వేడుకలు

### హాజరైన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** తెలుగు దేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ పుట్టినరోజు వేడుకలు ఇల్లందు టిడిపి కార్యాలయంలో ఘనంగా జరిగాయి. టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు, టిఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు దాసరి గోపాలకృష్ణ వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో 55కేజీ కేజీల కేకును కట్ చేసి గజమాల తో ప్రజా సేవకుడు నిరాడంబరుడు ఇల్లందు నియోజకవర్గ టిడిపి కన్వీనర్ ముద్రగడ వంశీని ఘనంగా సత్కరించి టిడిపిపార్టీ శ్రేణులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చెర్మన్ మడత వెంకట్ గౌడ్ ముఖ్య అతిధిగా విచ్చేసి ముద్రగడ వంశీ తో పాటు కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా మడత వెంకట్ గౌడ్ మాట్లాడుతూ ముద్రగడ అనే పేరును ఒక బ్రాండ్ గా మార్చుకొని పది మందికి సహాయం చేయడంలో ముందు ఉంటాడు అని పార్టీలతో సంభందం లేకుండా అందరికి తన సహాయసహకారాలు అందిస్తుంటాడని, తాను నమ్మిన సిద్ధంతం కోసం తెలంగాణలో టిడిపి పార్టీ కష్టకాలలో ఉన్నా తాను మాత్రం పార్టీ లో అంకిత భావం తో పనిచేస్తూ పార్టీ కి ఒక పట్టు కొమ్మల ముద్రగడ వంశీ వున్నారని అన్నారు. రానున్న కాలంలో పార్టీ కి మంచి భవిష్యత్ వస్తుందని, ప్రజల్లో అదే జరిగితే ముద్రగడ వంశీ కి మంచి భవిష్యత్ ఉండాలని చంద్రబాబు నాయుడు ఆ దిశగా వంశీకి బీసీ నాయకుడిగా జిల్లా స్థాయిలో పదవి ఇవ్వాలని అన్నారు.ముద్రగడ వంశీ మాట్లాడుతూ ఈరోజు నా పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన చాందావత్ రమేష్ బాబు, దాసరి గోపాలకృష్ణ వారి మిత్ర బృందం కు అభినందనలు తెలిపారు. ఇలా మీ అందరి మధ్యలో నా పుట్టినరోజు వేడుకలు చేసుకోవడం ఆనందంగా ఉందని పార్టీలు వేరు గ ఉన్నా మనమంతా అన్నదమ్ముల వలె కలిసి ఉన్నాం అని ఇదే స్ఫూర్తిని కొనసాగించాలి అని ముద్రగడ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సిహె.రమేష్ టీడీపీ నాయకులు శ్యామ్ తీవరి, చిలిమల బాబు,కంది రవి,కొబ్బరి శివ,మాటేలా రత్నాకర్, ముక్కు శ్రీవెద్, ప్రణయ్, వినీత్,చరణ్, స్వామి నాయక్, శివ,వేణు, నాగులు,రమేష్, లక్ష్మిణ్, తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ శాఖ అధికారిని నియమించండి

**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)–** అశ్వాపురం మండల వ్యవసాయ శాఖ అధికారి నియమించాలని మండల రైతు సంఘం నాయకులు తెలియజేశారు. గత కొన్ని రోజులుగా వ్యవసాయ శాఖ అధికారి లేకపోవడం రబి సీజన్లో పంట సమస్యలపై సూచనలు తెలుసుకోవడానికి అధికారి లేకపోవడం ఇబ్బంది కలుగుతుందని వారన్నారు. మండలంలో వ్యవసాయ మీద ఆధారపడే రైతంగం ఎక్కువ ఉండడంతో రైతులు సాగుచేసే, వరి, మిర్చి, మొక్కజొన్న , పెసర, మినుము, పంటలకు తగిన సూచనలు అందించడానికి వ్యవసాయ శాఖ అధికారి తప్పనిసరి అని వారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఎం. ఎ. ఓ.పోస్టుని వెంటనే భర్తీ చేయాలని వారు తెలియజేశారు.

## వర్గీకరణపై ఉన్న శ్రద్ధ – మహిళా రక్షణ పై ఉండదా..?

### జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు.. తోటమల్ల రమణమూర్తి



**భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్) –** రోజురోజుకు దేశంలో మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలపై శ్రద్ధ చూపని కేంద్ర ప్రభుత్వం దళితుల వర్గీకరణపై ప్రత్యేక దృష్టి సారించడం అభ్యంతరకరమని భద్రాద్రి కొత్తగూడెం జాతీయ మాల మహానాడు అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి అన్నారు.మంగళవారం భద్రాచలం పట్టణంలోని గిరిజన అభ్యుదయ భవనంలో భద్రాచలం మండల జాతీయ మాల మహానాడు మహిళా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ముందుగా జిల్లా అధ్యక్షులు రమణమూర్తి,జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి,జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, పలువురు నాయకులతో కలిసి భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం గిరిజన అభ్యుదయ భవనంలో జిల్లా మహిళా నాయకురాలు మద్దెటి జయమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ చింతిర్యాల రవికుమార్ మాట్లాడుతూ దళితులంతా ఐక్యతగా ఉండి రిజర్వేషన్ శాతాన్ని పెంచేలా ప్రభుత్వాలపై పోరాటాలు చేయాలని కోరారు.జిల్లా నూతన అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన రమణమూర్తి జిల్లాలో అన్ని మండలాల్లో పర్యటిస్తూ దళితుల సమస్యలను వెలికితీస్తూ మాలల అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు.అనంతరం జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి మాట్లాడుతూ దేశంలో మహిళలపై అఘాయిత్యాలు, ఆకృత్యాలు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం తమకేమీ పట్టనట్లు చోద్యం చూస్తుండటం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణ కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం మహిళ చట్టాలను అమలు చేయడంలో జాప్యం చేస్తూ, దళితుల వర్గీకరణ పై ప్రత్యేక శ్రద్ధ చూపడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం వర్గీకరణ పై దృష్టి సారించడం మాని, మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితులంతా ఐక్యతగా ఉండి రిజర్వేషన్ శాతాన్ని పెంచుకునేలా కృషి చేయటానికి పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెళ్ల గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్,జిల్లానాయకురాలు శెట్టి జయమ్మ, భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు కారంపూడి సాల్మన్, పలువురు మహిళా నాయకురాళ్లు, నాయకులు, వివిధ గ్రామాలకు చెందిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల వేతనాలు విడుదల చేయాలి



### సిఐటియు కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి

**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) –** గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలని పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ 26వేలు ఇవ్వాలని సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ ఎంపీ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పంచాయతీ కార్యాలయం ఆవరణలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో నర్సారెడ్డి మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి ఏడో తేదీ వరకు జరుగుతున్న కరపత్ర క్యాంపియన్ లో భాగంగా పంచాయతీ కార్మికులకు కరపత్రాల పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సవరించి నూతన జీవోలు ఉన్నప్పటికీ 12 నుంచి 18 సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు కనీస వేతనాలు ను సవరిస్తూ జీవో విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల నిర్లక్ష్య కారణంగా కార్మికుల తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా జీఓను సవరించి రూ 26వేలు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలో పని చేస్తే కార్మిక కుటుంబాలలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని పెన్షన్లు మంజూరు చేయాలని తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని రిటైర్మెంట్ తర్వాత కాంట్రాక్ట్ కార్మికులందరికీ రూ 5లక్షలు ఇవ్వాలని నర్సారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు కార్మికులు శ్రీనివాస్, సాయి, చెన్నకేశవులు, అనసూయ, సుశీల, రజినీకాంత్, గురవమ్మ ,వెంకటమ్మ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలికల పాఠశాలలో కెరియర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం





**పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్)–** గిరిజన బాలబాలికలు జీవితంలో అత్యున్నత స్థానంలో నిలవడానికి మనసులో అనుకున్న గోల్ సాధించడానికి ఇప్పటి నుండే ప్రణాళికలు రూపొందించుకొని తాను సాధించి జీవితంలో స్థిరపడ డానికే ప్రేరణ కెరిర్ గైడెన్స్ ద్వారా అవగాహన పెంపొందించుకోవడానికి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు.మంగళవారం పాల్వంచ మండలంలోని ఉలవనూరు ఏ జి హెచ్ ఎస్ బాలికల ఆశ్రమ పాఠశాలలో 8, 9, 10 వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు వివిధ శాఖల అధికారులతో ఏర్పాటుచేసిన కెరిర్ గైడెన్స్ అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థినిలే కాక 8వ,9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు పదో తరగతి అయిపోయిన తర్వాత భవిష్యత్తులో ఏ రంగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో, ఇప్పటి నుండే కెరిర్ గైడెన్స్ పై అవగాహన కల్పించే ఉద్దేశంతో విద్యా ఉద్యోగ సమాచారం పిల్లలందరూ తెలుసుకునే విధంగా పాఠశాలల్లో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇది ఎంతగానో విద్యార్థినీ విద్యార్థులకు ఉపయోగపడుతుందని దీన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా సంబంధిత ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బాలబాలికల్లో అంతర్గతంగా దాగి ఉన్న టాలెంట్ ను గుర్తించి, వారు ఏ రంగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో వారికి సలహాలు సూచనలు ఇవ్వాలని, పదవ తరగతి పరీక్షలలో పిల్లలందరూ మంచి గ్రేడులలో పాసయ్యేలా సంబంధిత హెచ్ఎం, సబ్జెక్ట్ టీచర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రతిరోజు విద్యార్థినిలు పాఠశాలల్లో పెట్టిన చార్టులు చదివి వాటిలోని సారాంశాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని మనసులో ఒక గోల్ ఏర్పాటు చేసుకొని సామర్థ్యాలను పెంచుకోవాలని అన్నారు. కెరియర్ గైడెన్స్ పై మీ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ శాఖలలో పని చేసే నిష్ణాతులైన ఉద్యోగస్తులు వారు ఉద్యోగాలు ఎలా పొందారో వాటికి సంబంధించిన సాధకబాదాల గురించి విపులంగా వివరించారని, ప్రతి ఒక్కరూ శ్రద్ధగా విన్నారు కాబట్టి భవిష్యత్తులో మీరు ఏమి కాదల్చుకున్నారో ఇప్పటినుంచే ప్రణాళికల రూపొందించుకుని ముందుకు పోవాలని అన్నారు. చాలామంది విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో ఏమి కాదల్చుకున్నారో చాలా విపులంగా వారి మనసులోని మాటను చెప్పారని, చాలా సంతోషం మీ తల్లిదండ్రులు మీ మీద ఎంతో నమ్మకంతో మీ భవిష్యత్తు బాగుపడాలని కూలి పనులు చేసుకుంటూ మిమ్మల్ని చదివిస్తున్నారని వారి నమ్మకాన్ని వామ్మో చేయకుండా వారి కోరిక నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ డిఈ, స్పెషల్ ఆఫీసర్ మధుకర్, తాహసిల్దారు వివేక్, ఎంపీడీవో విజయ్ భాస్కర్ రెడ్డి, ఎంఈఓ శ్రీరామమూర్తి, అగ్రికల్చర్ ఆఫీసర్ శంభో శంకర్, మెడికల్ ఆఫీసర్ తేజశ్రీ, డిఈఈ సుధా, ఎస్సై సురేష్,ఇతర శాఖల సిబ్బంది విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# బి.టీ.పీ.ఎస్. రైల్వే ట్రాక్ భూ నిర్వాసితుల చర్చలు విఫలం






### తమ డిమాండ్లను ఆమోదిస్తేనే అంగీకారం తెలుపుదామంటున్న భూ నిర్వాసితులు.

**మణుగూరు సూర్య మేజర్ న్యూస్)-** బిటీపీఎస్ రైల్వే ట్రాక్ భూ నిర్వాసితులు మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తోనిర్వహించిన చర్చల విఫలమయమని రైతులు తెలియజేశారు. రైతులు పలు డిమాండ్లను ప్రస్తుత మార్కెట్ ప్రకారం ప్యాకేజీ ఇవ్వాలని, అలాగే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లేదా నిర్వాసితులకు ఉద్యోగం ఇవ్వాలని నిర్వాసితులు తెలియజేశారు. మండల పరిధిలో ఇప్పలసింగారం పంచాయతీలోని బి.టి.పి.ఎస్. రైల్వే ట్రాక్ భూ నిర్వాసితులు, జిల్లా కలెక్టర్ చర్చల పిలుపు మేరకు, మణుగూరు మండల తహసీల్దార్ వారి కార్యాలయంలో హాజరు అవడం జరిగింది. దీనిలో కోల్పోతున్న భూమికి మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలని అలాగే 18 సంవత్సరాలు నిండిన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లేదా ఉద్యోగం లేదా కంపెని లాభాలలో నిర్వాసితులకు వాట ఇవ్వాలని, అనే ప్రధాన డిమాండ్లు కలెక్టర్ కి తెలియజేయడం జరిగింది. దీనికి కలెక్టర్ గతంలో ఇచ్చినట్టు ఇప్పుడు ఇవ్వడం కుదరదని, అలాగే భూమి ఎక్కువ పోవడం లేదు కాబట్టి, ఆర్ అండ్ ఆర్ ఇవ్వడం జరగదని ,అసలు ఇది భూ సేకరణ చట్టంలోనే లేదు అని తెలియజేయడం జరిగింది.దీనితో 2013 భూ సేకరణ చట్టంలోనే ఇవన్నీ ఉన్నాయని ఏజెన్సీ ఏరియాలో భూసేకరణ చట్టం తప్పనిసరిగా పాటించాలని, నిర్వాసిత కుటుంబాలకు సంబంధించి గతంలో హైకోర్టు వారు వివిధ సందర్భాలలో ఇచ్చిన తీర్పులను, భూసేకరణ చట్టం లోని వివరాలను జిల్లా కలెక్టర్ కి నిర్వాసితులు, వారి తరుపున హాజరు అయిన వారు వివరించడం జరిగినది. దానికి స్పందించిన కలెక్టర్ భూమి ఎక్కువ మొత్తం పోతేనే ఆర్ అండ్ ఆర్ వర్తిస్తుంది నిర్వాసితులు ఎక్కువ భూములు పోవడం లేదు కాబట్టి వర్తించదు ఆయన అన్నారు. అంతేకాకుండాప్రభుత్వం నుండి అన్ని విధముల సహాయం, స్వయం ఉపాధి పథకాలు, మిగిలిన భూములలో డ్రిప్ సౌకర్యం, పామాయిల్ సాగుకు కావాల్సిన అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. దీనికి నిర్వాసితులు తమకు కావాల్సింది భూసేకరణ చట్టం ప్రకారం మాకు ప్రభావిత కుటుంబాలకు రావాల్సిన ఆర్ , ఆర్ ప్యాకేజీ లేదా ఉద్యోగం ఇస్తేనే భూసేకరణకు ఒప్పుకుంటాము లేని యెడల భూములు ఇచ్చే ప్రసక్తే లేదు.. మీరు ఏమి తెలియజేసిన మాకు వ్రాత పూర్వకముగా తెలియజేసిన యెడల మేము చర్చించి మా యొక్క తుది నిర్ణయం తెలియజేస్తాము అని చెప్పి చర్చలను అర్ధాంతరంగా ముగించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది సోడే వెంకటేశ్వర్లు, భూ నిర్వాసితులు పాల్వంచ శ్రీను, సోడే రామచంద్రు, సోడే బుచ్చిరాములు, సోడే రవి కుమార్, బండారు కృష్ణ, నరసింహారావు. బండారు గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థులకు సర్వం సిద్ధం చేయాలి




**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)-** ఇంటర్మీడియట్ పరీక్ష రాసే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా ప్రతిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్య అభిమన్యు డిమాండ్ చేశారు.భద్రాచలం పట్టణంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా అందులో పాల్గొని మాట్లాడుతూ ఎండలు విపరీతంగా ఉండడంతో విద్యార్థులు పరీక్ష హాల్లో అసౌకర్యానికి గురవుతారని, అందుకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ఫ్యాన్లు ట్యూబ్ లైట్లు, తాగడానికి మంచినీరు ప్రతి గదిలో ఏర్పాటు చేయాలని, నిబంధనల పేరుతో విద్యార్థులను ఇబ్బందుల గురిచేయ వద్దని, అలాగే వారికి మరుగుదొడ్లు కూడా శుభ్రంగా ఉంచే విధంగా చూడాలని విధుల నిర్వహిస్తున్న సిబ్బందికి సైతం అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు వెళ్లే సందర్భంలో అన్ని రకాల ప్రజలు వాహనదారులు కూడా సహాయ సహకారాలు అందించాలని, ఆర్టీసీ బస్సులు సైతం విద్యార్థుల పరీక్షల సమయానికి అనుగుణంగా నడపాలని, ప్రైవేటు యాజమాన్యాలను కూడా విద్యార్థులను పరీక్షలకు దూరం చేసే పద్ధతులకు భిన్నంగా వివరించాలని, హాల్ టికెట్లను అందరికీ అందించాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలిగిన విద్యార్థులు ఒక్కరిలో ఎవరైనా పరీక్ష రాయడానికి ఇబ్బందులకు పడ్డ ఎస్ఎఫ్ఐ తరఫున పరీక్షా కేంద్రం వద్దనే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని,విద్యార్థులు ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకునే విధంగా ఈ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఎస్ఎఫ్ఐ కోరుకుంటుందని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నాగకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు రవీంద్ర,సాయి, కిరణ్, సుమన్, చందు పాల్గొన్నారు.

# షెడ్యూల్ కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలి

### కార్మిక శాఖ సహాయ అధికారి కార్యాలయం ఎదుట సీఐటీయూ ధర్నా



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** 73 రకాల షెడ్యూల్ కార్మికుల కు కనీస వేతన డ్రాఫ్టును రాష్ట్ర ప్రభుత్వం సవరణ చేసి రూ 26వేలు అమలు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఇల్లందు కార్మిక శాఖ సహాయ అధికారి కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శాస్త్రి కి వినతి పత్రాన్ని అందజేశారు.షెడ్యూలు కార్మికుల సర్వేలు రాష్ట్ర వ్యాపితంగా చేస్తున్నట్లు అందులో భాగంగా ఇల్లందు బిల్డింగు వర్కర్స్, సోలార్ పవర్ ప్లాంట్ ,సింగరేణి కాంట్రాక్టర్ కార్మికులు, రైస్ దాల్ ఆయిల్ మిల్ కార్మికులు, ఇటుక బట్టలు, ఫౌండ్రి, ఆటో,షోరూం,షాప్ ఎంప్లాయిస్, ఇండస్ట్రియల్ వర్కర్లు,అసంఘటిత రంగ కార్మికులలో సర్వేలు చేసీ సర్వేలో వచ్చిన సమస్యలపై ఏ ఎల్ ఓ కు వినతి పత్రం అందజేసామని తెలిపారు.అనంతరం జరిగిన సభలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి, మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ లు పాల్గొని మాట్లాడుతూ1957లో 15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ డా ,, ఆక్రాయిడ్ ఫార్ములా ప్రకారం కనీస వేతనాల నిర్ణయానికి ప్రాతిపదికగా ఉండాలని ప్రభుత్వం,యాజమాన్యాలు, కార్మిక సంఘాలు ఆమోదించాయని సుప్రీం కోర్టు కూడ కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని సలహా ఇచ్చిందని అయినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు,యాజమాన్యాలు పట్టించుకోకుండా కార్మికుల శ్రమ దోపిడి చేస్తున్నాయని వారు అన్నారు. ప్రజా పాలన అందిస్తామని కార్మికులకు మెరుగైన వేతనాలు పెంపు దల చేస్తామని హామీలిచ్చి అధికారం లోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా కనీస వేతన సవరణ చేసి జీ ఓ విడుదల చేయాలని కోరారు. లేని చో ఈ సమస్య పై దశలవారి ఆందోళనా పోరాటాలు ఉద్రుతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమాలలో కామ నాగరాజు,మహమూద్, కటకం రాజయ్య,భద్రు,వెంకన్న, లక్ష్మణ్ పాసి,రాము, ఎన్ శ్రీనివాస్,ప్రేమ్ చంద్,రాజు,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాలను పరిశీలించిన తహశీల్దార్ స్వాతిబిందు

### పరీక్షలు సమీపిస్తుండడంతో శ్రద్ధగా చదవాలని బాలికలకు సూచన

### మెనూ పట్టిక,వంట పదార్థాల పరిశీలన





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల,కళాశాల ను మంగళవారం మండల తహశీల్దార్ కె బిందు స్వాతి పరిశీలించారు. ఇంటర్, 10వ తరగతి పరీక్షలు సమీపిస్తుండడంతో విద్యార్థులు శ్రద్ధతో చదవాలని సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణంలోని మెనూ పట్టికను పరిశీలించి విద్యార్థుల కొరకు వండిన ఆహార పదార్థాలను రుచి చూశారు.పాఠశాల విద్యార్థులకు సంబంధించిన వసతులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు వెళ్లే గారికి వీధిలైట్లు ఏర్పాటు చేయించాలని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ పద్మజ కోరారు.స్పందించిన తహశీల్దార్ వెంటనే సంబంధిత విద్యుత్ అధికారులకు ఫోన్లో సంప్రదించి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు వెళ్లే దారిలో వీధి రైతులు ఏర్పాటు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వీరభద్రం, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ పద్మజ,సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** నేటి నుంచి ప్రారంభం అయ్యే ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయినట్లు టేకులపల్లి ప్రభుత్వం జూనియర్ కళాశాల సిఎస్ కే.బసవమ్మ, డి ఓ కే ప్రసాద్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఇన్విజిలేటర్స్‌తో సమావేశం నిర్వహించారు. వారు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం శాంతి యుతంగా జరిగే విధంగా చుడాలని కళాశాల సిబ్బందికి సూచించారు. మరియు పరీక్షల నిర్వహణకు సహాయం అందిస్తున్న అన్ని డిపార్ట్మెంట్ల వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

# నేడు జరిగే ర్యాలీ ప్రదర్శనను జయప్రదం చేయండి

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** నేడు కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం నుండి రైల్వే స్టేషన్ వరకు జరిగే డప్పు ర్యాలీ ప్రదర్శన జయప్రదం చేయాలని ఎమ్మార్పీ ఎస్ నేత నల్లగట్ల వెంకన్న పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోమండల, జిల్లాలోని ఎమ్మార్పీఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఆలయ ప్రతిష్టకు శంకుస్థాపన



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లి మండలం బిల్లుడుతండా (ప) రామకిష్టపురం గ్రామం నందు బొడ్రాయి, ముత్యాలమ్మ, శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రతిష్టకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శంకర్,బోస్,చిన్న,బిచ్చ రమేష్, బిక్కు హతిరం,గుగులోత్ రమేష్, రాజు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ ఆరోగ్య రక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**– కుటుంబనియంత్రణ, అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి**

**– దెందుకూరు పీహెచ్ సి లో ఆశ 'డే' కార్యక్రమం**




**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని దెందుకూరు పీహెచ్సి లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరుపున పీహెచ్సి వైద్య లు డా. పృధ్వి రాజ్ ఆధ్వర్యంలో మంగళవారం ఆశ 'డే' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పృధ్విరాజ్ నాయక్ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ ఆరోగ్యం పై పారా మెడికల్ సిబ్బంది దృష్టి సారించాలని హై రిస్క్ గర్భవతులను గుర్తించి డాక్టర్ ద్వారా వైద్య సేవలు అందించే టట్లు చూడలని సూచించారు. కమ్యూనిటీ హెల్త్ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంటూవ్యాధులు ప్రబలకుండా సూచించారు రానున్న వేసవికాలం దృష్ట్యా వడ దెబ్బ గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని వివరించారు ఈ కార్యక్రమంలో వివిధ పారా మెడికల్ సిబ్బంది మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు

# ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం




**మధిర, సూర్య మేజర్ న్యూస్:** మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో టీజీ జివిబి అకౌంటెంట్ వై దసరాధ భువనేశ్వరి ల ముద్దుల కుమార్తె చిరంజీవి హియ ఆరాధ్య పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఆదరణ సేవ ఫౌండేషన్ లో వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి ఆహారము పండ్లు మిఠాయిలు అందించారు ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి దసరాధ భువనేశ్వరి కి ప్రత్యేక ధన్యవాదాలు హియ ఆరాధ్య కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ ఉపకేంద్రంలో లైన్మెన్ డే ఉత్సవాలు

**కల్లూరు మార్చి 4(సూర్య న్యూస్):** మండల విద్యుత్ స్టేషన్ నందు నిర్వహించిన లైన్మెన్ డే పురస్కరించుకొని విద్యుత్ ఉద్యో గుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించిన విద్యుత్ ఉద్యోగులు. సంస్థ మనుగడ కొరకు, తమ బాధ్యతలను, విధులను, తమ కర్తవ్యం గా భావిస్తూ, వినియోగదారుల పట్ల స్నేహభావంతో ఉంటామని, వారికి అన్ని వేళలో అందుబాటులో ఉంటు పనిచేస్తామని సిబ్బందితో ప్రతిజ్ఞ చేపించారు. విద్యుత్ శాఖ అధికారి వెంకట్, సబ్ ఇంజనీర్ పి గురునాథములు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఉపకేంద్రములో పనిచేస్తున్న సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్, ఎల్ రవి, లైన్ ఇన్స్పెక్టర్ లు బత్తుల సత్యనారాయణ, ఉస్మాన్ బేగ్, గ్రామీణ లైన్ మెన్ శ్రీను, జూనియర్ లైన్మెన్ లు, మురళి, రమేష్,రవి, జాన్, సబ్ స్టేషన్ ఆపరేటర్లను, బిల్లు కలెక్టర్లను, స్పాట్ బిల్లర్లు కిరణ్, రాజారావు పాల్గొన్నారు.



# పాలకులకు భవన నిర్మాణ కార్మికుల సమస్యలు కనపడవా

**-: ఐ యఫ్ టి యు**



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:** భవన నిర్మాణ సంక్షేమ బోర్డు స్కీములను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టొద్దని, ప్రభుత్వమే నేరుగా సంక్షేమ బోర్డు పథకాలను కార్మికులకు అందించాలని ఐ యఫ్ టి యు నాయకులు కోరారు. తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం, భారత కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ కమిటీల పిలుపులో భాగంగా మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి లేబర్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారి విజయ భాస్కర్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఐ యఫ్ టి యు జిల్లా అధ్యక్షులు షేక్ సుభాహాన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు భవన నిర్మాణ కార్మికులు కానీ వారి సమస్యలు ఈ పాలకులకు ఎందుకు కనిపించటం లేదని విమర్శించారు. కార్మికులు కూడా ఓట్లు వేస్తేనే గేలేచిన ప్రజాప్రతినిధులు ఈరోజు కార్మికుల పొట్ట కొట్టే విధంగా నూతన చట్టాలను అమలు చేయటానికి ప్రభుత్వాలు పునుకుంటున్న కూడా నోరు మెదపని ప్రజాప్రతినిధులు కార్మికుల వైప లేక బడా పెట్టుబడిదారుల వైపు అని స్పష్టం చేయాలని వారన్నారు. ఇకనైనా తక్షణమే కార్మికుల కర్షకుల పక్షాన నిలబడాలని లేని ఎడల ప్రజా ప్రతినిధుల క్యాంప్ ఆఫీసులు మరియు ఇళ్లను కూడా ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. అదేవిదంగా తెలంగాణ ప్రగతిశిల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు బోడ నాగేశ్వరరావ్, గుగులోత్ పటేల్ లు సంక్షేమ బోర్డు పథకలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టాలని చూస్తున్నారని, ఈ యొక్క ప్రతిపాదనను వెంటనే వెనక్కి తీసుకోవలన్నారు, ప్రభుత్వమే నేరుగా కార్మికులకు సంక్షేమ పథకాలను ఇవ్వాలని అన్నారు, వెల్ఫేర్ బోర్డు అడ్వైజరి కమిటీని కార్మిక సంఘాల ప్రతినిధులతో ఏర్పాటు చేయాలన్నారు, 55 సంవత్సరాల నిండిన కార్మికులకు ప్రతినెలా పదివేల రూపాయలు ఇవ్వాలన్నారు, సంక్షేమ బోర్డులో నమోదు అయి ఉన్న కార్మికులకు సైకిళ్లు మరియు భద్రత కిట్లు ఇవ్వాలన్నారు, సంక్షేమ పథకాలను మెరుగుపరచాలన్నారు, జిల్లా లేబర్ కార్యాలయంలో అనేక అవకతకులు జరుగుతున్నాయని,దళారులను ప్రోత్సహిస్తున్నారని వటిని అరికట్టాలన్నారు. భవన నిర్మాణ కార్మిక సమస్యలను పరిష్కరించలేని ఎడల అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున దశల వారి కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు గౌని మోహన్ రావు, సైదారావు, రాం నరసయ్య,సతీష్ హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కోసం బిఆర్ఎస్ అందరితో కలిసి పని చేస్తుంది





**ఖమ్మం, (సూర్య బ్యూరో):** రైతుల కోసం బిఆర్ఎస్ అందరితో కలిసి పనిచేస్తుందని ఎమ్మెల్సీ తాత మధు సూదన్ అన్నారు. ఖమ్మం, జిల్లా పరిషత్ మీటింగ్ హా ల్ నందు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా మహాసభ సందర్భంగా ఏర్పాటు చేసిన మిర్చి ధర పతనం – పరిష్కార మార్గ ం పై సెమినార్ కు హాజరైన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూ దన్ మాట్లా డుతూ, మిర్చి ఎకరానికి రెండు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని రైతు అంటున్నారన్నారు. 4 రూపాయలు వస్తాయని ఆశతో నష్టాలు వస్తున్న రైతులు మిర్చి వేస్తున్నారనిఅంతర్జాతీయ మార్కెట్ గురుంచి రైతులకు తెలియదని పేర్కొన్నారు ట్రంప్ దేశం గురుంచే మాట్లాడుతాడు అది మనం కాదనలేమనిమరి ఇక్కడ ఉన్న ప్రభుత్వాలు ఏమి చేస్తున్నాయని ప్రశ్నించారు. ప్రపంచ మార్కెట్ లో ఏమి జరుగుతుందో రైతులకు తెలియదు అనిరైతులను చైతన్య పరిచే బాధ్యత రైతు సంఘాల మీద ఉంది అని అన్నారు. 50 శాతం పైగా మిర్చిని రైతులు పండిస్తున్నారనిటెక్నాలజీని ఉపయోగించుకొని పంటలు పండించాలని ఇప్పటికీ రైతులకు తెలియదుఅని అన్నారు. రైతులను ఎడ్యుకేట్ చేయాల్సిన బాధ్యత మన పై ఉందని,మార్కెట్లో రైతుల పంట దళారుల పాలవుతుందని,కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత 10వేల రూపాయలు పెట్టుబడి సహాయం అందించారన్నారు. అది రైతులకు ఎంతో కొంత ప్రయోజనం చేకూరిందని,అది పూర్తి పరిష్కారమని మేము చెప్పటం లేదు అని భవిష్యత్తులో పార్టీలు రాజకీయాలకతీతంగా రైతుల ప్రయోజనలు కాపాడటం కోసం ఐక్యంగా పోరాటం చేయాలన్నారు. రైతుల కోసం బీఆర్ఎస్ అందరితో కలిసి పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బాణోత్ చంద్రావతి,వ్యవసాయ శాస్త్రవేత్త శరత్ బాబు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, దొండపాటి రమేష్, ఏ.ఐ.యు. కే.ఎస్ రాష్ట్ర నాయకులు గుర్రం అచయ్య, కొండపర్తి గోవిందరావు, ఎస్.కే.యు జాతీయ నాయకులు నల్లమల్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్!

**– మాజీ ఎంపీ నామ**



**ఖమ్మం (సూర్య బ్యూరో):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న సందర్భంగా, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పరీక్షలు రాయనున్న విద్యార్థినీ, విద్యార్థులకు బీఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆల్ ది బెస్ట్ చెప్పారు. కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసమే విజయానికి మూలాధారమని, ప్రశాంతంగా చదివి ధైర్యంగా పరీక్షలు రాయాలని సూచించారు. మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు గర్వకారణంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

# తహసీల్దార్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్లు నమునాని పరిశీలించిన

**:– ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్**



**వైరాసూర్యమేజర్ న్యూస్ః–** వైరా మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం నందు నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల నమూనా ఇంటిని పరిశీలించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవారికి ఇల్లు ఇవ్వాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుంది దాంట్లో భాగంగా స్థానిక ఎమ్మార్వో ఆఫీసులో ఇందిరమ్మ ఇళ్ల నమూనా ని నిర్మించితే ప్రజలు దాన్ని చూసి అదే విధంగా ఐదు లక్షల వ్యయంతో కట్టుకోవడానికి అనువైన విధంగా ఉంటదని సందర్శనార్థం దీన్ని నిర్మించడం జరిగింది. ప్రతి ఒక్కరు ఈ నమూనాన్ని పరిశీలించుకొని ఎవరైతే లబ్ధిదారులు ఉంటారో వారు ఈ విధంగా ఇల్లు కట్టుకోవాలని దానికి రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యేగా మీ పక్షాన ఉండి ప్రతి పేదవాడు కలను సహకారం చేసే విధంగా ఈ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, మాజీ మార్క్ ఫైట్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, బోళ్ళ గంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, శీలం చంద్రశేఖర్ రెడ్డి, వీరంశెట్టి సీతారాములు, నారవనేని అశోక్, ఆది ఆనందరావు, కర్నాటి హనుమంతరావు, గద్దె మల్లికార్జున్, తెళ్ళూరి వీరయ్య, నాగనబోయిన కృష్ణ, యంగల కృష్ణ, లక్ష్మణ్ నాయక్, వేల్పుల భరత్, కంభంపాటి సత్యనారాయణ, కట్ల సాయి, తదితర గార్లు పాల్గొన్నారు.

# నైపుణ్య శిక్షణ కార్యక్రమాల అమలుకు పక్కా ప్రణాళిక రూపొందించాలి...

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ**
**-వేసవిలో విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ కోర్సులు ఏర్పాటు**
**-జీవనోపాది, నైపుణ్య సముపార్జన, అవగాహన (సంకల్ప్) కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**






**ఖమ్మం (సూర్య బ్యూరో):**
నైపుణ్య శిక్షణ కార్యక్రమాల అమలుకు పక్కా ప్రణాళిక రూపొందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఉపాధి అధికారి కార్యాలయం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ అక్విజిషన్ అండ్ నాలెడ్జ్ అవేర్నెస్ ఫర్ లైవ్లిహుడ్ ప్రమోషన్ (సంకల్ప్) కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.సంకల్ప్ కార్యక్రమ అమలుకు తీసుకోవాల్సిన కార్యాచరణపై అధికారులతో అదనపు కలెక్టర్ చర్చించి, పలు సూచనలు చేశారు. కెరియర్ కౌన్సిల్ సెల్, ప్రతి కళాశాలలో నైపుణ్య శిక్షణ, స్కిల్స్ సెల్, స్కిల్ డెవలప్మెంట్ గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల ద్వారా నైపుణ్య అభివృద్ధి, స్కిల్ డెవలప్మెంట్ క్రింద చేపట్టే కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాలను సమన్వయం చేసుకుంటూ శిక్షణ నుంచి చిన్న వ్యాపారం ప్రారంభించే వరకు అవసరమైన సహాయ, సహకారాలను అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.యువతకు ప్రస్తుత ట్రెండ్, డిమాండ్ ప్రకారం అవసరమైన కోర్సులలో శిక్షణ అందించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. యువతకు అందించే కోర్సుల వివరాలు, అర్హత, వసతి అంశాలను పూర్తిగా ప్లాన్ చేసుకోవాలని అన్నారు. జిల్లాలో ఉన్న వివిధ వర్గాల రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో సమ్మర్ సమయంలో నెల రోజుల పాటు ప్రత్యేక ప్రొగ్రాం క్రింద వివిధ కోర్సులలో శిక్షణ ఏర్పాటు చేయాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు స్కిల్ అప్ గ్రెడేషన్, వారి వారసులకు కెరియర్ గైడెన్స్ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఐటీడీఏ ద్వారా శిక్షణా కార్యక్ర మాలు, టీ- ఐడియా, టి - ప్రైడ్, పీఎం విశ్వకర్మ, పిఎం ఎఫ్ఎంఈ, ఉపాధి కల్పన మొదలగు వివిధ కార్యక్రమాల వినియోగిస్తూ నైపుణ్య శిక్షణ కార్యక్రమాల అమలుకు చర్యలుచేపట్టాలని, సంపూర్ణ అవగాహనతో విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. రైతు వేదికలను వినియోగిస్తూ ఆధునిక సాగు పద్ధతులు, వివిధ పంటలు, హార్టికల్చర్, వ్యవసాయ అధికారి పరీక్షలపై అవగాహన కల్పన కార్యక్రమాలకు చర్యలు చేపట్టాలని అన్నారు. అధికంగా పంట పండిస్తున్న రైతుల సాగు పద్ధతులు అనుభవాలను ఇతరులకు తెలిసేలా చూడాలని అన్నారు. డి మార్ట్ వంటి వాణిజ్య కార్యకలాపాలకు వినియోగపడేలా కూరగాయల పెంపకం, పూల మొక్కల పెంపకం ప్రోత్సహించాలని అన్నారు.జిల్లాలో వివిధ శాఖల క్రింద చేపట్టే నైపుణ్య శిక్షణ కార్యక్రమాలపై ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేయాలని సోమవారం మరోసారి సమావేశం నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కె. సత్యనారా యణ, జిల్లా బీసీ సంక్షేమ అధికారి జి. జ్యోతి, ఎస్సి కార్పొరేషన్ ఈ.డి. నవీన్ బాబు, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పురంధర్, మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ వి. విజేత, జిల్లా పరిశ్రమల అధికారి సీతారాం, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. సుజాత, ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్ ఏ. శ్రీనివాస రావు, వ్యవసాయ, కార్మిక శాఖ, ఎస్టీ వెల్ఫేర్, డి.ఆర్.డి.ఓ కార్యాలయ, బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏ.ఐ. ద్వారా విద్యార్థులకు సులభతరంగా విద్యా బోధన

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-5వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాల పెంపు లక్ష్యం**
**-ఖమ్మం జిల్లాలో 7 పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద అమలు**
**-53వ డివిజన్ ఎన్.ఎస్.పి. కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఏ.ఐ. తరగతి విద్యా బోధనను పరిశీలించిన జిల్లా కలెక్టర్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
సర్కారు బడిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేథ)ను వినియోగిస్తూ విద్యార్థులకు సులభతరంగా విద్యా బోధన చేసేందుకు చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ 53వ డివిజన్ ఎన్.ఎస్.పి. కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఏ.ఐ. విద్యా బోధనను పరిశీలించి, ఏ.ఐ. విద్యా బోధనకు అవలంబిస్తున్న పద్ధతులను తెలుసుకున్న కలెక్టర్ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏ.ఐ.) ను వినియోగిస్తూ విద్యార్థులను ఆకట్టుకునేలా సులభ రీతిలో బోధన ప్రారంభించాలని అన్నారు. విద్యార్థులకు మంచి లెర్నింగ్ ఎక్స్పీరియన్స్ దక్కేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంచేందుకు ఏ.ఐ. సహాయంతో నూతన బోధన పద్ధతులను ప్రవేశపెట్టిందని, మన ఖమ్మం జిల్లాలో 7 ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తుగా పైలెట్ ప్రాజెక్టు క్రింద ఏ.ఐ. విద్యా బోధనను ప్రారంభిస్తున్నామని, ఖమ్మం అర్బన్ ప్రాంతంలో నాలుగు పాఠశాలలు, నేలకొండపల్లి మండలం సింగిరెడ్డి పాలెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, సత్తుపల్లి మండలంలోని సిద్ధారం, ఎన్టీఆర్ నగర్ లలో ప్రాథమిక పాఠశాలలో ఈ బోధన ఏర్పాటు చేశామని అన్నారు.ఏ.ఐ. కోర్సు ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా ఉంటుందని, విద్యార్థి సామర్థ్యాన్ని అంచనా వేస్తూ దానికి అనుగుణంగా బోధన జరిగేలా ఏ.ఐ. కోర్సులు రూపొందించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి వరకు చదివే విద్యార్థులకు కనీస అభ్యాస సామర్థ్యాలు పెంచేలా ఏ.ఐ. ను వినియోగించడం జరుగుతుందని, పిల్లలు తెలుగు, ఆంగ్లం బాగా చదివి, రాసేలా, గణిత అంశాల్లో పట్టు సాధించేలా చూడడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. ప్రభుత్వ ప్రాథమిక ఎన్.ఎస్.పి. పాఠశాలలో 3 నుండి 5వ తరగతిలో వెనకబడిన ప్రతి 10 మంది విద్యార్థులను ఎంపిక చేసి, ప్రస్తుతం తెలుగు, గణితంలో ఏ.ఐ. ద్వారా పాఠాలను బోదించడం జరుగుతుందని అకడమిక్ మానిటరింగ్ అధికారి రవి కుమార్ కలెక్టర్ కు వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాలల్లో ఏఐ పాఠాలు నేర్చుకుంటున్న చిన్నారులతో ముచ్చటించారు. పిల్లలతో ఏ.ఐ. ద్వారా తెలుగు చదివించి వాటి అర్థం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ మానిటరింగ్ అధికారి కె. రవి కుమార్, ఎం.ఈ.ఓ. శైలజా లక్ష్మీ, జి.సి.డి.ఓ. తులసి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుర్రి వెంకన్న, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

# వేసవి దృష్ట్యా అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలి...

**-అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ, -వైరా మండలంలో క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ కూలీల పని ప్రదేశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
వేసవిలో వడ గాల్పుల పట్ల అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ఉపాధి హామీ కార్మికులకు సూచించారు.మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలో ఉపాధి హామీ కూలీలను కలిసి ముచ్చటించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో అం దుతున్న సేవలు, ప్రభుత్వ పాఠశాలల్లో వస్తున్న మార్పులు, తదితర అంశాలను అదనపు కలెక్టర్ వివరించారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధి హామీ పని వేళలో మార్పులు చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పని ప్రదేశాల వద్ద అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పని ప్రదేశాల మధ్య చల్లని త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. వడ గాల్పుల వల్ల వచ్చే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వేసవి కాలంలో ప్రతి రోజు నీరు త్రాగడం, గొడుగు తీసుకుని బయటికి రావడం, వేడి గాల్పులు వచ్చే సమయంలో ఇంట్లో ఉండటం వంటి వివిధ అంశాలను పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు రక్షణ ఏది -?



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 4 :**
జర్నలిస్టుల పై భౌతికంగా, మానసికంగా సోషల్ మీడియా వేదికను చేసుకొని దాడులకు పాల్పడుతున్న చోటా నాయకుల పై పూర్తి స్థాయిలో తగు చర్యలు తీసుకోవాలని పట్టణ మహిళా ఎస్ ఐ డి హరిత కు మంగళవారం కల్లూరు మండల జర్నలిస్టు సంఘాలు ఫిర్యాదు చేశాయి. గత కొద్ది రోజులుగా సోషల్ మీడియా వేదికగా పలువురు వ్యక్తులు జర్నలిస్టుల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ జర్నలిస్టుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. జర్నలిస్టులు అక్షర జ్ఞానం లేని వారని, అర్ధ జ్ఞానంతో మేధావుల ఫోజులు కొడుతున్నారని, అసభ్యకర పద జాలాలతో మాట్లాడుతూ మీకు జర్నలిజం నేర్పిందని, చెత్త లం. కొడకా అని అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని, గతంలో పలువురు జర్నలిస్టులను చంపేస్తామని బెదిరించి భయ బ్రాంతులకు గురి చేశారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా పోలీసు శాఖ వారు ఇట్టి విషయము పై పూర్తి స్థాయిలో త్వరిత గతిన విచారణ చేపట్టి జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పూసపెల్లి ఓసి ప్రారంభం అయ్యే వరకు జెకె 5 కార్మికుల బదిలీలు ఉండవు

## - ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టీకరణ

## - బొగ్గు ఉన్నత వరకు జెకె 5 ఓసి నీ నడుపుతాం.... జీఎం కృష్ణయ్య





**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–**
ఇల్లందు ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేసిన పూసపెల్లి ఓసి ప్రారంభం అయ్యేవరకు జెకె 5 కార్మికులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేసే ప్రసక్తే లేదని శాసనసభ్యులు కోరం కనకయ్య స్పష్టం చేశారు. మార్చి 31 లోపు జెకె 5 ఓసి నీ మూసివేస్తారన్న ప్రచారం జరుగు తుండడంతో ఎమ్మెల్యే అనుచర వర్గంతో మంగళవారం ఆ గని ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జెకె 5 ఓ సి లో పనిచేస్తున్న కార్మికులు ఇతర ప్రాంతాలకు బదిలీ బదిలీ అవుతామన్న ఆలోచనలు పెట్టుకోవద్దని, ఇల్లందు ఏరియాలో బొగ్గు నిల్వలు ఉన్నంతవరకు సింగరేణి యాజమాన్యం కార్మికులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేయరని, ఒకవేళ పూసపల్లి ఓసి ప్రారంభానికి ఆలస్యం జరిగితే ఇక్కడ పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు చెల్లించి అయినా ఇక్కడే ఉంచాలని జీఎంను కోరారు. ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కకు, సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం దృష్టికి తీసుకువెళ్లి కార్మికులకు తగు న్యాయం చేస్తామని అన్నారు. గతంలో కూడా 21ఇంక్ లైన్ మూసివేస్తామని ప్రచారం జరగడంతో 24 గంటల్లోనే తిరిగి ఆ గనికి పర్మిషన్ తెచ్చామని అన్నారు. జనరల్ మేనేజర్ కృష్ణయ్య మాట్లాడుతూ జే కే 5 గనిలో బొగ్గు నిలువలు చివరి దశకు వచ్చాయని, కోల్ ఉన్నంతవరకు గనిని నడుపుతామని, త్వరలో ప్రారంభం కానున్న పూస పెల్లి ఓసీలో పనిచేయడానికి ప్రస్తుతమున్న ఉద్యోగుల్లో 50 శాతం మందిని ఇక్కడ ఉంచుతామని అన్నారు. కొద్దిరోజుల్లో ఈ ఎస్ ఏ మీటింగ్ జరగను న్నదని, ఆ మీటింగ్ లో తీసుకునే నిర్ణయాలను అమలు చేయవలసి ఉంటుందని అన్నారు. నూతన ఓసి లో సర్వే పిల్లరింగ్, ఆర్ అండ్ ఆర్, పైపులైన్ ల పనులు జరుగుతున్నాయని అన్నారు. ప్రస్తుతం నడుస్తున్న జెకె 5 ఓసిని జీవితకాలం కొనసాగిస్తామని, అటు తర్వాతనే పూస పెల్లి ఓసి ప్రారంభమవుతుందని, బొగ్గు నాణ్యత కూడా బాగానే ఉందని అన్నారు. ఎమ్మెల్యే వెంట వచ్చిన ఐఎన్ టియుసి ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జెకె 5 ఓసి ఈ నెలతో ముగియనున్న విషయాన్ని కార్మిక వర్గం జీర్ణించుకోలేకపోతున్నదని, ఇప్పటికే ఒక శవల్ ను ఇతర ప్రాంతాలకు పంపారని, దీని వెంట పని చేసే 15 మంది కార్మికులను కూడా బదిలీ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి గోచికొండ సత్యనారాయణ, మహబూబ్ పాల్గొన్నారు.

# శివాలయ హుండీ ఆదాయం లెక్కింపు...



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**
మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయ హుండీల ఆదాయాన్ని దేవాదాయ శాఖ కొత్తగూడెం డివిజన్ ఇన్స్పెక్టర్ బేల్ సింగ్ పర్యవేక్షణలో అధికారులు మంగళవారం లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ మాట్లాడుతూ హుండీ ద్వారా, రూ 3 లక్షల43 వేల 340 లు, అదేవిధంగా షాపులు, అర్జిత సేవలు, దర్శనం, కళ్యాణ కట్నాలు తో కలిపి మొత్తం రూ 9 లక్షల 3 వేల 504ల ఆదాయం వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది, ఆలయ సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# వైరా సబ్ స్టేషన్‌లో 8 యంవిఏ ట్రాన్స్ ఫార్మర్ల అమర్చిన సిబ్బంది





**వైరాసూర్యమేజర్ న్యూస్ః**
వైరా సబ్ స్టేషన్ లో వేసవి కాలం తోపాటు పెరుగుతున్న విద్యుత్ వినియోగం ఇతర అవసరాల దృష్య 5 యంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్స్(పిటిఆర్) ను మార్చివేసి,8యంవిఏ లను విద్యుత్ శాఖ అధికారులు అమర్చారు.. దీంతో, వైరా మండలం లో ఉన్న మారుమూల గ్రామాలకు చెందిన విద్యుత్ వినియో గదారుని కి నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయడం జరుగుతుందని ఏఈ సుందరకుమార్ తెలిపారు. డిఈ ఈ లు బండి శ్రీనివారావు , బద్రు పవర్ , ఏడీఈ పి. కిరణ్ కుమార్ , ఏఈ లు పచ్చిగళ్ల సుందర్ కుమార్ ,పాలేటి.వెంకటసాయి, బి. భోజ్య నాయక్ తో పాటు సిబ్బంది ట్రాన్స్ఫర్ ర్ల అమరిక లో పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల సదస్సు సద్వినియోగం చేసుకోండి

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–**
అశ్వాపురంవిద్యుత్ కార్యాలయ ఆవరణలో విద్యుత్ వినియోదారుల కోసం లోకల్ కోర్టు ఏర్పర్చినట్లు టిజి ఎన్ పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్స్ ఎన్ వి వేణుగోపాల చారి తెలియజేశారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చడం. ఓల్టేజ్ హెచ్చుతగ్గులు డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల లోపాలు ఉన్న మీటర్లు మార్చడం నూతన సర్వీసులు మంజూరు క్రమబద్ధీకరణ సర్వీసు పేరు మార్పు వాడకనీ కన్నా హెచ్ మొత్తంలో గల బిల్లులు కేటగిరీ మార్పు సర్వీసు రద్దు మొదలగు వాటికి సంబంధించిన విద్యుత్ వినియోదారులు రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు ఈ ఫిర్యాదులు ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు స్వీకరించబడునని అన్నారు కావున టీజీఎన్ పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారులు ఈ మంచి అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ చరణ్ దాస్, ఎం . రామారావు పాల్గొన్నారు.

# ఎండుతున్న పంటలకు సీతారామ ప్రాజెక్ట్ భరోసా

**–సీతారామ ప్రాజెక్ట్ మూడు లిఫ్ట్ ల ద్వారా గోదావరి జలాలు**
**–అన్నపురెడ్డి మండలంలో గోదావరి జలాలకు రైతులు పూజలు**
**–గోదావరి నుంచి వంద కిలో మీటర్ల దూరంలో రాజీవ్ కెనాల్ కు చేరనున్న గోదావరి జలాల**
**–.రాజీవ్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ కు గోదావరి జలాలు**
**–నాగార్జున సాగర్ ఆయకట్టు స్థిరీకరణ కు గోదావరి జలాలు**
**–మంత్రి తుమ్మల సీఎం రేవంత్ పై రైతాంగం ప్రశంసలు**

**సూర్య ప్రతినిధి ఖమ్మం**
చేతికందే పంటలు ఎండి పోకుండా సాగు నీటికి భరోసా గా నిలిచింది సీతారామ ప్రాజెక్ట్.ఓ పక్క నాగార్జున సాగర్ ఆయకట్టు కు సాగు నీటి ఎద్దడి లేకుండా మరో పక్క దశాబ్దాల సాగు నీటి కలను సాకారం చేస్తూ గోదారమ్మ పరుగులు పెడుతుంది.గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్య శ్యామలం చేయాలనే మంత్రి తుమ్మల సంకల్పం నెరవేరే శుభ సందర్భం.సీతారామ ప్రాజెక్ట్ లిఫ్ట్ మోటార్లు ఆన్ అవ్వడంతో రాజీవ్ కెనాల్ లో గోదారమ్మ పరవళ్ల తో వైరా రిజర్వాయర్ కు, అక్కడ నుంచి సాగర్ ఆయకట్టు కు గోదావరి జలాలు చేరే వేళ రైతాంగం గోదారమ్మ కు పూజలు చేస్తూ.. మంత్రి తుమ్మల పై ప్రశంసలు కురిపిస్తున్నారు ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగం.దశాబ్దాల సాగు నీటి కలను సాకారం చేస్తూ గోదారమ్మ పరుగులు పెడుతుంది.ఉమ్మడి ఖమ్మం జిల్లా గోదావరి జలాలతో సస్య శ్యామలం చేయాలనే మంత్రి తుమ్మల చిరకాల స్వప్నం సాకారం అయిన సందర్భం. సీతారామ ప్రాజెక్ట్ మూడు పంప్ హౌస్ లిఫ్ట్ లు ఆన్ చేయాలని మంత్రి తుమ్మల ఆదేశాల తో అశ్వాపురం మండలం బీ.జీ కొత్తూరు వద్ద మొదటి పంప్ హౌస్ లిఫ్ట్ మోటార్ ఆన్ చేయగా అక్కడ నుంచి గోదావరి జలాలు ముల్కలపల్లి మండలం పూసుగూడెం రెండో లిఫ్ట్ కు అక్కడ నుంచి కమలాపురం మూడో లిఫ్ట్ కు చేరతాయి.మూడు లిఫ్ట్ లను మంత్రి తుమ్మల క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు.





**...రాజీవ్ కెనాల్‌తో సాగర్ ఆయకట్టు స్థిరీకరణ**
....ఖమ్మం జిల్లాలో నాగార్జున సాగర్ ఆయకట్టు కింద వైరా మధిర సత్తుపల్లి నియోజక వర్గాల్లో ఆయకట్టు ఉంది.సాగర్ నుంచి నీటి ఎద్దడి ఉంటే పంటలు ఎండి పోకుండా సాగర్ ఆయకట్టు స్థిరీకరణ కోసం రాజీవ్ కెనాల్ కు మంత్రి తుమ్మల రూపకల్పన చేసారు.అశ్వాపురం బీ.జీ కొత్తూరు వద్ద మొదటి పంప్ హౌస్ లిఫ్ట్ నుంచి 1500 క్యూసెక్కుల నీరు వంద కిలో మీటర్లు దూరంలో ఉన్న రాజీవ్ కెనాల్ చేరుతుంది.మూడు లిఫ్ట్ లు ఎత్తి పోసిన గోదావరి నీళ్ళు ఏన్కూర్ వద్ద సాగర్ కెనాల్ కు చేరతాయి.రాజీవ్ కెనాల్ గా నామకరణం చేసిన ఈ కెనాల్ లో గోదారమ్మ పరుగులు తీస్తూ వైరా రిజర్వాయర్ కు చేరతాయి. అక్కడ నుంచి సాగర్ ఆయకట్టు కు గ్రావిటీ కెనాల్స్ ద్వారా సాగు నీరు పంట పొలాలు చేరతాయి.లక్షా 30 వేల ఎకరాల్లో ఆయకట్టు కు నీటి ఎద్దడి లేకుండా సీతారామ ప్రాజెక్ట్ భరోసా గా నిలిచింది.....కృష్ణా బేసిన్ గోదావరి బేసిన్ అనుసంధానం గా గోదారమ్మ కృష్ణమ్మ నదుల అనుసంధానం గా రాజీవ్ కెనాల్ మారింది....గోదావరి నీళ్ళు వైరా రిజర్వాయర్ కు చేరేలా కెనాల్ కు రూపకల్పన చేసి పట్టుదల గా పూర్తి చేసిన మంత్రి తుమ్మల అపర భగీరథుడు లా చరిత్రలో నిలిచారని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**గోదారమ్మ కు చంద్రుగొండ, ముల్కలపల్లిలి అన్నపురెడ్డి పల్లి రైతాంగం పూజలు**
దశాబ్దాలుగా సాగు నీటి కోసం గిరిజన రైతాంగం ఎదురు చూపులు.వర్షాధారంగా పంటలు సాగు చేసే వారు.ఇన్నాళ్ళ కష్టాలు దూరం చేస్తూ చంద్రుగొండ అన్నపురెడ్డి పల్లి మండలం సాగు నీటి కలను సాకారం చేస్తూ సీతారామ కాలువల్లో నీళ్ళు చూసిన రైతాంగం వెలకట్ట లేని సంతోషంలో ఉన్నారు. పంటలు ఎండి పోయే దశలో గోదారమ్మ మా పంటలను తల్లిలా కాపాడటానికి కాలువల్లో పరవళ్ళు తొక్కుతుందనీ రైతులు సంబరాలు చేస్తూ గోదారమ్మ కు పూజలు చేసారు.గిరిజన రైతాంగం తలరాత మార్చేలా సీతారామ ప్రాజెక్ట్ తో మంత్రి తుమ్మల అపర భగీరథుడు లా చరిత్రలో నిలిచారని హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళలకు ఆటల పోటీలు

**మహిళ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి**

**సేవ సమితి అధ్యక్షురాలు వీ.రమ**



**ఇల్లందు, సూర్య( మేజర్ న్యూస్)–** ఇల్లందు ఏరియాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని సేవా సమితి అధ్యక్షురాలు బి రమ పేర్కొన్నారు . ఈ సందర్భముగా సేవా అధ్యక్షురాలు వి.రమ ఆదేశాల మేరకు ఉద్యోగుల కుటుంబ మహిళలకు, సేవా సమితి సభ్యులకు ఆటల పోటీలను స్థానిక సింగరేణి పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ పోటిలలో గెలుపొందిన విజేతలకు మర్చి 8 న సి.ఇ.ఆర్ క్లబ్ లో నిర్వహించబడే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో సేవా అధ్యక్షురాలు వి.రమ చేతుల మీదుగా బహుమతులు ఇవ్వడం జరుగుతుందని యాజమాన్యం తెలిపింది.ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్, సేవా కార్యదర్శి సులక్షణ, మహిళలు, సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ తైక్వాండో ఓపెన్ స్టేట్ లెవల్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ చాటిన జిల్లా విద్యార్థులు



**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** ఈనెల 1, 2 హైదరాబాద్ యూసఫ్ గూడా కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన 13వ వరల్డ్ తైక్వాండో ఓపెన్ స్టేట్ లెవల్ ఇంటర్ స్కూల్స్ ఛాంపియన్‌షిప్‌లో భద్రాద్రి కొత్తగూడెం కి చెందిన విద్యార్థులు విజేతలుగా నిలిచారు. సబ్ జూనియర్ విభాగంలో దూలం భవనిత్, ఎన్ నిహస్విక, టీ గాయత్రి, పి జయ ప్రశాంత్ పాల్, కే జానకి రామ్, కే ధృవకృష్ణ జూనియర్ విభాగంలో, టీడీ ఈశ్వర్, ఎస్.కె మినహాస్ ముజామిల్, టి శుభశ్రీ, బి వర్షిత్ నందన్, ఎస్ కే సాహెల్, డి సాయి నిహాల్, ఎస్డి అబ్దుల్ వహీద్, పి జయ ప్రకాష్ పాల్, సిహెచ్ రేణు హాసిని, సిహెచ్ పూర్ణ శ్రీ, గణేష్, వి జీవశ్రీ, వి శ్రీ హర్ష ,చరణ్ పథకాలు సాధించారు. ఈ సందర్భంగా తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ సెక్రటరీ ఏ ప్రవీణ్ కుమార్ భద్రాద్రి కొత్తగూడెం పిల్లలు మంచి నైపుణ్యం కనబడుచారని ముందు ముందు జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో కూడా రాణించాలని భద్రాద్రి కొత్తగూడెం టైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ యండి మక్బుల్ హుస్సేన్, వైస్ ప్రెసిడెంట్ యండి సెమీయుద్దీన్, సెక్రటరీ లకినేపల్లి రమేష్ కుమార్, కోచ్ ఎస్ కే యాకుబ్ పాషా తో చెబుతూ అభినందించారు. విజేతలతో కోచ్ ఎల్ రమేష్ కుమార్ ఆర్గనైజర్ సెక్రెటరీ రవి కిరణ్, పాల్గున్నారు.

## ఆశ్రమ పాఠశాల బాలికలకు ఉన్నత విద్యపై అవగాహన







**జూలూరుపాడ, సూర్(మేజర్ న్యూస్) –** మండలంలోని పడమట నరసాపురం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల బాలికలకు ఉన్నత విద్యపై ఐటీడీఏ స్పెషల్ ఆఫీసర్ ఉదయ్ కుమార్ అవగాహన కల్పించారు.మంగళవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఐటిడిఏ పిఓ బి రాహుల్ సూచనలతో 10వ తరగతి విద్యార్థులకు పది తర్వాత ఉన్నత విద్యలో ఎలాంటి కోర్స్,ఏ సబ్జెక్ట్ చదివితే వారి కలలు సాకారం చేసుకోవచ్చని తెలిపారు.ఐటీడీఏ పీవో ప్రతేకంగా రూపొందించిన ఆరు రకాల కోర్సులకు సంబంధించిన చార్ట్ ను విద్యార్థులకు వివరించారు.ఈ చార్ట్ లోని పద్ధతులను విద్యార్థులు పాటిస్తే కేంద్ర,రాష్ట్ర వివిధ శాఖల్లో ఉద్యోగాలు పొందవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ స్వాతి బిందు, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి,మండల వైద్య అధికారి వెంకటేశ్వర్లు,ఆశ్రమ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు బి సుభద్రమ్మ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాయల సుభాష్ చంద్రబోస్ 9వ, వర్ధంతి సభ పోస్టర్ల ఆవిష్కరణ

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్**



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల 9న, ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) వర్ధంతి సభలో విప్లవాభిమానులు ప్రజలు సానుభూతిపరులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాసులైన్ ఇల్లందుపట్టణ కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.రవన్న నిబద్ధత గల, నిర్మాణ దక్షతగల అంకితభావంగల, నమ్మిన రాజకీయ సైద్ధాంతిక విశ్వాసాలను అమలు చేసే గొప్ప విప్లవకారుడని, ప్రజాపంథా రాజకీయాల మార్గదర్శకులలో ఒకరని, ఆయన మారిన సమాజ స్థితిని అర్థం చేసుకొని బోధించిన వ్యక్తి గ గుర్తింపు పద్దాడని ఆవెలుగులోనే ఈరోజు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ప్రజాపంథా నడుస్తున్నది ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడానికి కృషి చేస్తున్నదనీ, ఇల్లందు పట్టణ కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి అన్నారు.ఇల్లందు చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రవన్న వర్ధంతికి ముద్రించిన ప్రచార వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) రెండు తెలుగు రాష్ట్రాల విప్లవోద్యమ నాయకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా ఆ తర్వాత నీడమొక్రసి పార్టీకి దాదాపు రెండున్నర దశాబ్దాలకు పైగా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడు కేంద్ర కమిటీ నాయకునిగా ఉన్నాడు ఖమ్మం వరంగల్ పశ్చిమగోదావరి ఏజెన్సీ ఉద్యమానికి దశాబ్ద కాలం పునాదులు వేస్తూ తీవ్ర కృషి చేశారని తెలిపారు.ఆనాడు పార్టీతనకు అప్పగించిన ఏజెన్సీ ప్రతిఘటన దళాల రక్షణకు వాటిని నిలబెట్టుటకు శత్రువు దాడులను ఎదుర్కొని దళాలను ఉద్యమాన్ని నిలబెట్టడానికి తన జీవితాన్నంత రంగరించి కృషి చేశాడని,మైదాన ప్రాంత ఉద్యమ అండదండలు లేకుండా ఏజెన్సీ ఉద్యమం నిలబడదని విశ్వసించి మైదాన ప్రాంత ఉద్యమ నిర్మాణానికి తీవ్ర కృషి చేశాడని ఆయన పేర్కొన్నారు. ఈనెల 9న ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో రవన్న వర్ధంతి సభకు కదలి రావాలని విప్లవ అభిమానులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, కొత్తపల్లి రఘు, నరేష్, బాలు, చందర్, సదా, బాలాజీ, సంజీవ్, రాకం రవి, చీమల లక్ష్మీనారాయణ, కొరస వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో విద్యార్థులకు సరైన వసతులు కల్పించాలి





**జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ జి భానుమతి**

**చంద్రుగొండలోని పలు వసతి గృహాలు ఆకస్మికంగా తనిఖీ**

**చంద్రుగొండ, సూర్య(మేజర్ న్యూస్)–** చంద్రుగొండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, గిరిజన బాలికల వసతిగృహం, ఎస్సీ బాలుర వసతి గృహాలను, మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ జి భానుమతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థుల గదులను, వంటశాలను, బాత్రూం గదులను, క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పలు రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థుల వద్దకు వెళ్లి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని నేరుగా అడిగి తెలుసుకున్నారు. గిరిజన బాలికల వసతిగృహం విద్యార్థినిలు తమకు సరిపడా బాత్రూమ్స్ లేవని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. వంట గదిలో కూడా సరైన వంట సామాగ్రి లేకపోవడంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనంతోపాటు సరైన వసతులు కల్పించాలని కోరారు. వసతి గృహాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ముఖ్యంగా వంట గదులను డైనింగ్ హాలు, ప్రతిరోజు శుభ్రపరచాలన్నారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థిని, విద్యార్థులకు ఇబ్బంది కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ డిపెండెంట్ కౌన్సిల్ పి నిరంజన్ రావు, సీనియర్ న్యాయవాది మెందు రాజమల్లు, హాస్టల్ వార్డెన్స్ కవితా, సోనీ, సునీత, గోపాల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## లైన్ మాన్ దివస్ సందర్భంగా లైన్ మెన్‌కు సన్మానం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** లైన్ మెన్ దివస్ రోజు సందర్భంగా టేకులపల్లి మండలం బొమ్మనపల్లి క్లస్టర్ పరిధిలోని సులానగర్లో పనిచేస్తున్న లైన్ మెన్ భూక్యా దేవ్ సింగ్ ను ఆ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. విద్యుత్ శాఖ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు ఇక్కడి సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బొమ్మనపల్లి విద్యుత్ శాఖ ఏఈ బుజ్జి కన్నయ్య మాట్లాడారు. విద్యుత్ శాఖ ఆదేశాల మేరకు సంస్థలో పనిచేస్తున్న కార్మికులందరికీ ముందస్తు జాగ్రత్తలు, వాడవలసిన పరికరాలపై అవగాహన నిర్వహించి పరికరాలను అందజేశారు. విద్యుత్ కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత తమ శాఖపై ఉందన్నారు. కార్మికుల యోగ క్షేమాల కొరకు కంటికి రెప్పలా కాపాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మనపల్లి విద్యుత్ శాఖ సిబ్బంది వసీం పాషా, ఎస్ కే యాకూబ్, డి చరణ్, లచ్చు, భాష, ప్రవర్ధన్ కుమార్, ఏ.శ్రీనివాసచారి, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమతో నిండిన హృదయమే నిజమైన సంపద





**కరకగూడెం ఎస్సై రాజేందర్**

**ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం**

**వలస ఆదివాసీలకు దుప్పట్లు పంపిణీ**

**కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రేమతో నిండిన హృదయమే నిజమైన సంపదని కరకగూడెం ఎస్సై రాజేందర్ అభిప్రాయపడ్డారు. మంగళవారం 'ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ ఆఫ్ సికింద్రాబాద్'సభ్యులు, కరకగూడెం గ్రామీణ వైద్యులు షేక్ సోందు పాషా ఆధ్వర్యంలో మండలం లోని అంగోరుగూడెం వలస ఆదివాసీ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్సై పాల్గొని సుమారు 50 కుటుంబాలకు దుప్పట్లు అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవలో ఎనలేని సంతృప్తి దాగివుంటుందని ప్రతీ ఒక్కరూ ప్రస్తుత రోజుల్లో అభాగ్యులకు ఏదో రూపంలో అండగా నిలబడలన్నారు. అంతేకాకుండా ఏజెన్సీలో ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ వారి సేవలు అభినందనీయంమని ప్రసంసించారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులు సోందుపాషా మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను గుర్తించి రానున్న రోజుల్లో పేదలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ సభ్యులు,పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఇల్లందు కోర్టులో మెగా లోక్ అదాలత్




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఈ నెల 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఇల్లందు కోర్టులో మెగా లోక్ అదాలత్ జరుగుతున్నట్లు టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ పైన గానీ తమకు తెలిసిన వారి పైన గాని ఎలాంటి కేసులు ఉన్నా వారితో రాజీ చేసుకుని లోక్ అదాలత్ కు హాజరు కావచ్చని, దాంతో కేసులు పూర్తిగా అంటే శాశ్వతంగా క్లోజ్ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. లోక్ అదాలత్ ద్వారా కొట్టుకున్న, చీటింగ్, దొంగతనం, వివాహం తదితర కేసులను రాజీ ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎస్సై విజ్ఞప్తి చేశారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పనివేళలు మార్చాలి –ఐఎఫ్టియు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** వేసవికాలం ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని గ్రామ పంచాయతీ కార్మికుల పనివేళలు ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం12 గంటల వరకు మార్చాలని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కుసారంగపాణి,రాష్ట్ర నాయకులు ఎండి.రాసుద్దిన్, తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి తొగర సామెల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఇల్లందు మండలం సుభాష్ నగర్లో గ్రామపంచాయతీ కార్మికుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీసవేతనం నెలకు రూ 26వేలు ఇవ్వాలని,మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.యూనియన్ మండల అధ్యక్షులు రామిశెట్టి నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు రావూరి ఉపేందర్ రావు,కారంగుల కిరణ్, నల్లబోతు వీరబాబు, మోకాళ్ళ రమేష్, పూనెం చిట్టిబాబు, గుర్రం వీరస్వామి, గుంట నాగరాజు, కొరివి బాబురావు, వెంకన్న, ప్రేమ్ కుమార్, శ్రీదేవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్‌గా ఎన్నికైన యాస యుగంధర్ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఇల్లందర్ టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్‌గా ఎన్నికైన యాస యుగంధర్ ను మంగళవారం ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇల్లందు మునిసిపల్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో కలిసి పూలమాల తో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో అడ్వకేట్ సువర్ణపాక సత్య నారాయణ, ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎట్టి హరికృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి ఆరెం కిరణ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముక్తి కృష్ణ, మాజీ ఎంపీటీసీ పాయం కృష్ణ ప్రసాద్, అప్పల మురళీ, కుంజ నవీన్ తదితరులు పాల్గొన్నారు.




# చదువు ఉంటే బంగారు భవిష్యత్తు

**గురువులను, తల్లిదండ్రులను గౌరవించాలి**

**రాంనగర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు**

**ఘనంగా వీడ్కోలు సభ సన్మాన కార్యక్రమం**



**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)–** చదువు ఉంటే బంగారు భవిష్యత్తు ఉంటుందని క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని గురువులను తల్లిదండ్రులను గౌరవించాలని రాంనగర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సీత, ఉపాధ్యాయురాళ్లు పద్మజ వెంకటరమణలు పేర్కొన్నారు. మంగళవారం చుంచుపల్లి మండల పరిధిలో ఉన్న రాంనగర్ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు మహిళా టీచర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో టీచర్లు మాట్లాడుతూ గురువులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా వింటూ పరీక్షల్లో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని పేర్కొన్నారు. చదువుతోపాటు క్రమశిక్షణ ముఖ్యమని తెలిపారు. బాల్యం దశలో ఉన్న విద్యార్థినిలు సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ పుస్తకాలకు దగ్గర కావాలని తెలిపారు. ఖాళీ సమయంలో సమయాన్ని వృధా చేయకుండా చదువుల పైనే దృష్టి పెట్టాలని చెప్పారు. మొదటి దశలోనే పునాది గట్టిగా ఉంటే భవిష్యత్తులో చదువుల్లో సులువుగా రాణించే అవకాశం ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రుల సూచనలకు గౌరవించి వారి అడుగుజాడల్లో నడిచి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని విద్యార్థినిలకు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముందుగా విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన సర్వే రెమ్యూనరేషన్ చెల్లించాలి

**టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ.రాంబాబు**



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** కులగణన రెమ్యూనరేషన్ పెంచాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల గణన సర్వే నిర్వహించిన ఎన్యుమరేటర్ల కు, సూపర్ వైజర్ల కు రెమ్యూ న రేషన్ నేటి వరకు అందలేదన్నారు. వివిధ జిల్లా ల కు నిధులు మంజూరు చేసినప్పటి కి రెమ్యూన రేషన్ అందక పోవటం వలన సర్వే నిర్వహించిన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు మానసికంగా ఇబ్బంది పడుతున్నారని, తక్షణమే అధికారులు స్పందించి రెమ్యూ న రేషన్ చెల్లింపులు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్సీగా శ్రీపాల్ రెడ్డి విజయం ఉపాధ్యాయులందరి విజయం

**పిఆర్ టియు జిల్లా అధ్యక్షులు డి వెంకటేశ్వరరావు**




**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్) –** నల్గొండ, వరంగల్, ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికలలో పిఆర్టియు అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయం ఉపాధ్యాయులందరి విజయమని పిఆర్ టియు జిల్లా అధ్యక్షులు డి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం శ్రీపాల్ రెడ్డి విజయం సాధించిన సందర్భంగా డి వెంకటేశ్వరరావు , జిల్లా ప్రధాన కార్యదర్శి బి రవి అధ్యక్షతన కొత్తగూడెం పట్టణం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి ఓల్డ్ డిపో వరకు భారి విజయోత్సవ బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డి.వి మాట్లాడుతూ పింగిలి శ్రీపాల్ రెడ్డి ఎమ్మెల్సీగా సాధించిన విజయం ఇది ఉపాధ్యాయులందరి విజయమని ఎన్నికల సందర్భంగా ఉపాధ్యాయులకు ఇచ్చిన 6హామీలను నెరవేర్చడానికి పిఆర్టియు సంఘం, పింగళి శ్రీపాల్ రెడ్డి నాయకత్వంలో తప్పక కృషి చేస్తుందని తెలియజేశారు ఈ సందర్భంగా ఎన్నికల్లో విజయం సాధించడానికి కృషి చేసినటువంటి మండల జిల్లా రాష్ట్ర బాధ్యులకు ప్రాథమిక సభ్యులకు ఓటు వేసి గెలిపించినటువంటి అందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి బి రవి మాట్లాడుతూ పిఆర్‌టియు అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి ఎమ్మెల్సీగా గెలవడం అనేది ఉపాధ్యాయులకు ఎంతో మేలు చేకూర్చుతుందని రాబోయే కాలంలో ఉపాధ్యాయుల సమస్యలన్నీ సాధించబడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిఆర్టియు శ్రేణులకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యకర్తలందరికీ మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు.

# ఈనెల 7న తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం(ఏఐకేఎస్) మండల ప్రథమ మహాసభ

**పాల్వంచ. సూర్య(మేజర్ న్యూస్)** ఈ నెల 7వతేదీన పాల్వంచలోని చంద్ర రాజేశ్వరరావు భవన్ (సిపిఐ కార్యాలయం)లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం(ఏఐకేఎస్) మండల ప్రథమ మహాసభ ఏర్పాటు చేయడమైనదని రైతు సంఘం పాల్వంచ మండల పట్టణ సమితి పేర్కొంది. ఈ మహాసభలో రైతాంగ సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేసి నూతన కమిటీని ఎన్నుకొని రాబోయే రోజుల్లో రైతు గిట్టుబాటు ధర, రుణమాఫీ, రైతుబంధు తదితర సమస్యలపై కార్యచరణ రూపొందించి భవిష్యత్ పోరాటాలకు రైతులు సంసిద్ధం చేసేందుకు ఈ మహాసభ జరగనున్నది. ఈ మహాసభలో రాజకీయాలకు అతీతంగా రైతులు సకాలంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేసారు. మహాసభలో పాల్గొను నాయకులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే . సాబీర్ పాషా, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రా నరేంద్ర కుమార్, తదితర జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 5, మార్చి 2025

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడం దుర్మార్గం

### 55 ఏండ్లు నిండిన కార్మికుల కు నెలకు రూ 10వేల పెన్షన్ ఇవ్వాలి

### ఈఎస్ ఐ,పిఎఫ్ ను అమలు చేయాలి

### భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ ముందు ఐఎఫ్ టియు ధర్నా



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** భవన నిర్మాణ కార్మికుల సంక్షే మ బోర్డు పథకాలను ప్రైవేటు ఇన్సూ రెన్స్ కంపెనీలకు కట్టబెట్టొద్దని, ప్రభుత్వమే నేరుగా సంక్షేమ పథకాలను కార్మికులకు అందించాలని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష ,కార్యద ర్శులు కొక్కు సారంగపాణి, జె.సీ తారామయ్య డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సమస్య లు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్టియు జాతీయ కమిటీ పిలుపు మేరకు మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ముందు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీ ని కార్మిక సంఘాల ప్రతినిధుల తో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మికులకు పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమా రూ 10 లక్షలు ఇవ్వాలని, 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు నెలకు రూ 10 వేలు పెన్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్మికుల అడ్డాలవద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని, మ్యారేజి, మెటర్నెటి గిఫ్ట్ లకు లక్ష రూపాయలకు పెంచా లని,హాస్ప టలైజేషన్కు రోజుకు వెయ్యి రూపాయల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు.సాధారణ మరణానికి 5 లక్షలకు ప్రమాద మరణానికి రూ 10 లక్షలకు పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేబర్ కార్డు ఉండి రెన్యువల్ చేయించుకోని కార్మికులు ప్రమాదాలకు గురై చనిపోతే మరియు వికలాంగులైన వారికి క్లైములు అందజేయాలని డిమాండ్ చేశారు.కార్మికులంద రికీ ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం కలెక్టరేట్ లో ఏసిఎల్ ప్రకృద్దీన్ కి 15 డిమాండ్ తో కూడిన మెమో రాండాన్ని సమర్పించారు.భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు రావూరి ఉపేందర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఎండి.రాసు ద్దిన్,గౌని నాగేశ్వరరావు,జిల్లా సహాయ కార్యదర్శిఎన్.సంజీవ్, జిల్లా కోశాధికారి మోత్కూరి మల్లికార్జునరావు,తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎర్ణం శ్రీనివాస్,ఐఎఫ్ టియు జిల్లా నాయకులు బి.వెంకటమ్మ, మంకెన వెంకటేశ్వర్లు,ఎల్. మారుతీరావు,భవణ నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రాజేష్,వెంకన్న,కొమరం మల్లేష్,నీలమ్మ, భద్రమ్మ, లలిత,పద్మ,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఉమెన్స్ సెల్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు






**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి ప్రధాన కార్యాలయములో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కార్పొరేట్ ఏరియా పరిధిలోని అన్ని డిపార్ట్మెంట్ల లో పనిచేసే మహిళా అధికారులకు, ఉద్యోగులకు, అప్రెంటిస్ ఉద్యోగులకు, మహిళా కాంట్రాక్ట్ కార్మికులకు మంగళవారం ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్, పిఎం ఉమెన్స్ సెల్ కన్వీనర్ కవితా నాయుడు ముఖ్య అతిధి గా హాజరై ఈ ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, ఈ ఆటల పోటీలలో అత్యధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు, కాంట్రాక్ట్ మహిళా ఉద్యోగులు పాల్గొనడం చాలా సంతోషం అని అన్నారు. సింగరేణి సంస్థ ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహిస్తూ మహిళలను ప్రోత్సహిస్తుందన్నారు. దీనిలో భాగంగా కార్పొరేట్ ఏరియా పరిధిలోని మహిళా అధికారులకు, ఉద్యోగులకు, మహిళా కాంట్రాక్ట్ కార్మికులకు, అప్రెంటిస్ ఉద్యోగులకు బాంబ్ ఇన్ సిటీ , పాసింగ్ బాల్, మ్యూజికల్ చైర్ వంటి పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీలలో గెలుపొందిన మహిళా ఉద్యోగులకు మార్చి 8 వ తేదీన సాయంత్రం 3.00 గంటల నుండి సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ లో జరిగే మహిళ దినోత్సవ వేడుకలలో బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమములో ఉమెన్స్ డే ఆర్గనైజర్స్ పి.కిరణ్మయి, బి. సుమలత, డి.శారద, కే.రమ, ఏ.విజయ కుమారి, జిబి. అరుణకుమారి, కే.శైలజ, ఎన్.గౌతమి, బి.మౌనిక, ఏ.అరుణకుమారి , అక్బర్ జన్నత్ నిషా,కార్పొరేట్ ఏరియా మహిళా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రైవేటు డయాగ్నస్టిక్ సెంటర్స్ స్కానింగ్ ఎక్సరే రక్త పరీక్షల ఫీజుల నియంత్రణ సమావేశం

### డీఎంహెచ్ ఓ భాస్కర్ నాయక్



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎల్ భాస్కర్ అధ్యక్షతన మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం కొత్తగూడెంలో వివిధ రకాల రక్త పరీక్షలు, స్కానింగ్లు,ఎక్స్రే లకు సంబంధించిన ఫీజులను నియంత్రించుటకు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సమావేశం జరిగినది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాల్లో నడుస్తున్న ప్రైవేట్ దయాగ్నస్టిక్ సెంటర్లలో రక్త పరీక్షలకు,అల్ట్రా సౌండ్ స్కాన్ ఎక్సరే లకు తీసుకుంటున్న ఫీజులను నియంత్రణ చేయుట గూర్చి చర్చ జరిగినది జిల్లాల్లో ఒకే విధమైన రేటులను ఉండే విధంగా నిర్ణయించడం జరిగినది గతంలో తీసుకుంటున్న రేటుల లపై సుమారు 20 శాతం మేర తగ్గించడం జరిగినదిఈ సమావేశానికి ఐఎంఏ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ సిహెచ్ కృష్ణ ప్రసాద్,సెక్రెటరీ డాక్టర్ ముక్కన్టేశ్వరరావు, డాక్టర్ ప్రవీణ్ కోశాధికారి , ప్రభుత్వ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ పేథాలజీ డాక్టర్ తిరుపతి, డాక్టర్ రత్నకుమారి బయో కెమిస్ట్రీ ప్రైవేట్ దయాగ్నస్టిక్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని నూతనంగా నిర్ణయించిన ధరలకు ఆమోదం తెలిపారు.ఈ సమావేశంలో ఎండి ఫయాజుద్దీన్ డిప్యూటీ డెమో ఇతర సభ్యులు పాల్గొన్నారు

# అన్యాక్రాంతమవుతున్న సింగరేణి భూములు

### కొందరి ఆధీనంలో సుమారు 200 ఎకరాల సింగరేణి భూమి

### 1/70 యాక్ట్ లో ఆ భూముల్లో జోరుగా క్రయవిక్రయాలు

### పట్టించుకోని సింగరేణి సంస్థ



**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** అతిపెద్ద సంస్థ అయిన సింగరేణి సంస్థ తమ భూములు కాపాడుకోవడంలో విఫలమవుతున్నాయని విమర్శలు వస్తున్నాయి. ఎన్నో ఏళ్లుగా సింగరేణి సంస్థ లో ఉన్న భూములు కాలక్రమంగా అన్యాక్రాంతం అవుతూ వస్తున్నాయి. సింగరేణి సంస్థ అధికారులు పర్యవేక్షణ లోపంతో భూములకు రక్షణ కరువైంది తెలుస్తుంది... సింగరేణి సంస్థకు 12,500 ఎకరాల భూములు కలిగి ఉంది. ఇందులో లక్ష్మీదేవి పల్లి మండలం లోని హేమచంద్రపురము.చాతకొండ రెవెన్యూ పరిధిలో సింగరేణి భూములు ఉన్నాయి .ఐతే చాతకొండ రెవెన్యూ పరిధిలో ఉన్న సుమారు 200 ఎకరాల సింగరేణి భూములు ఏళ్లతరబడి కొందరి ఆధీనంలో ఉన్నట్టుగా తెలుస్తుంది. అటువైపుగా సింగరేణి సంస్థ అధికారులు పర్యవేక్షించకపోవడంతో.. ఈ భూముల్లో క్రయవిక్రయాలు చక చక జరిగిపోతున్నాయి.1/70 యాక్ట్లో క్రయవిక్రయాలు.. భూములకు రెక్కలు రావడంతో లక్ష్మీదేవి పల్లి మండల పరిధిలోని 1/70 యాక్ట్ ఉంది. చట్టపరంగా ఇక్కడ భూములకు క్రయవిక్రయాలు చేసేందుకు వీలు లేకపోయినా. చట్టాలను లెక్కచేయకుండా తమ ఆధీనంలో ఉన్న సింగరేణి భూములను సైలెంట్ క్రేయ విక్రయాలు చేసుకుంటున్నారు. ఇక్కడ భూములు.. ధరలకు రెక్కలు రావడంతో క్రయవిక్రయాలు చట్టపరంగా జరగకూడదు. అయినా కొందరు సింగరేణి భూములను అమ్ముకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి. చాతకొండ రెవెన్యూ పరిధిలో ఉన్న సింగరేణి భూములు ఏళ్ల తరబడి కొందరి ఆధీనంలో ఉన్న సుమారు 200 ఎకరాల సింగరేణి భూములను సంస్థ ఆధీనంలో తీసుకొని సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని స్థానికులు, సింగరేణి సంఘ నాయకులు, కార్మికులు సింగరేణి సంస్థను కోరుతున్నారు. ఇటీవల సింగరేణి సంస్థ సోలార్ ప్లాంట్ పై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో ఈ భూముల్లో కూడా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వలన ఎంతోమంది నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఇక్కడ ఉద్యోగ అవకాశాలు స్థానికులకు కలిగే అవకాశం ఉంది.

### చాతకొండ రెవెన్యూ పరిధిలో ఉన్న సింగరేణి భూముల్లో సర్వే నిర్వహిస్తాం-సింగరేణి జిఎం సోలెం రాజు

చాతకొండ రెవెన్యూ పరిధిలో ఉన్న సింగరేణి భూముల్లో సర్వే నిర్వహిస్తాం. ఆధీనంలో తీసుకుంటాం. చాతకొండ రెవెన్యూ పరిధిలో ఉన్న సింగరేణి భూముల్లో సర్వే నిర్వహించి.. సింగరేణి భూములను అన్యాక్రాంతం కాకుండా చూసే బాధ్యత తమ పై ఉందని... రెవెన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి రికార్డులన్నీ పరిశీలించి సింగరేణి భూములను తిరిగి ఆధీనంలో తీసుకుంటామని. సింగరేణి జిఎం సోలెం రాజు సూర్య పత్రికకు తెలిపారు.

# ఇర్పా సుష్మారాణిని సన్మానించిన కొత్తగూడెం ఏరియా జిఎం



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** కోల్ ఇండియా లిమిటెడ్ ఇంటర్ కంపెనీ అథ్లెటిక్స్ టోర్నమెంట్ కార్పొరేట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అథ్లెటిక్స్ టోర్నమెంట్ నందు కొత్తగూడెం ఏరియా నుండి పోటీలకు హాజరై అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన ఇర్పా సుష్మారాణి ని మంగళవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు వారి జిఎం చాంబర్ నందు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ ఇర్పా సుష్మారాణి కంపెనీ లెవెల్ టోర్నమెంట్ కు కొత్తగూడెం ఏరియా నుండి పాల్గొని లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, 4%శ%100 పరుగు పందెం లలో మూడు సిల్వర్ బహుమతులను గెలుపొందారని అలాగే 100 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పథకం గెలుపొందడం జరిగిందన్నారు. కంపెనీ లెవెల్ క్రీడా పోటీలలో సింగరేణి క్రీడా ఉద్యోగులు పాల్గొని కంపెనీ పేరు తెచ్చేలా ఆడి గెలిచి వచ్చిన ప్రతి ఒక్కరికి,ముఖ్యంగా కొత్తగూడెం ఏరియాలో నుండి ఇర్పా సుష్మారాణి పాల్గొని పథకాలు సంపాదించినందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎంతో పాటు ఎస్ ఓ టు జి ఎం జీవీ కోటిరెడ్డి, డీజిఎం (పర్సనల్) బి. శివకేశవరావు, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి తౌర్య, ఎస్టేట్స్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్, కొత్తగూడెం ఏరియా స్పోర్ట్స్ మెంబర్ సిహెచ్ సాగర్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 05 మార్చి 2025

# మార్చి 6న జాబ్ మేళా నిర్వహణ ....

### –జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 6న గురువారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ లోని వై.ఎస్.కె. ఇన్ఫో టెక్ ప్రైవేటు లిమిటెడ్ లో అసెంబ్లింగ్ ఆపరేటర్, టెక్నికల్ టీమ్ సపోర్ట్, క్వాలిటీ చెకర్స్ ఖాళీల కొరకు ఎస్.ఎస్.సి., ఐ.టి.ఐ., ఏదేని డిగ్రీ పాస్, ఫెయిల్ అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన వారికి వేతనం 16 వేలు ఉంటుందని అన్నారు. అలాగే హైదరాబాద్ లోని జి.జే. సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లో కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ ఖాళీల కొరకు ఏదేని డిగ్రీ అర్హత కలవారు దరఖాస్తు చేసుకోవాలని, వేతనం 13 వేలు ఉంటుందని అన్నారు. మొత్తం 500 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు అర్హులని, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మార్చి 11 లోపు ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్ కోసం దరఖాస్తు సమర్పించాలి...

### –జిల్లా పరిశ్రమల అధికారి టి. సీతారాం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

మార్చి 11 లోపు ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్ కోసం దరఖాస్తు సమర్పించాలని జిల్లా పరిశ్రమల అధికారి టి. సీతారాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్ కి ఎంపికైన విద్యార్థులకు నెలవారి ఐదువేల రూపాయల భత్యం, ఒకేసారి 6 వేల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని, 12 నెలల పాటు ఇంటర్న్ షిప్ కాల వ్యవధిలో కనీసం ఆరు నెలల ఉద్యోగ శిక్షణ ఉంటుందని, వాస్తవ ప్రపంచ అనుభవాన్ని పొందేందుకు వృత్తిపరమైన వాణిజ్య నెట్వర్క్ రూపొందించి ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకు నేందుకు ఇంటర్న్ షిప్ ఉపయోగపడుతుందని అన్నారు. 21 నుంచి 24 సంవత్సరాల వయస్సు గల యువత ఇంటర్న్ షిప్ కోసం దరఖాస్తు చేసుకోవాలని, వీరి కుటుంబంలో ఎవరు ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండకూడదని, గత సంవత్సరపు కుటుంబ సంవత్సర ఆదాయం 8 లక్షల లోపు ఉండాలని, పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ, పాలిటెక్నిక్, డిప్లొమా, డిగ్రీ చదివిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ మార్చి 11 లోపు పూర్తి చేయాలని ఆసక్తి అర్హత కలవారు pminternship.mca.gov.in పోర్టల్లో లాగిన్ చేసి ఆసక్తి గల వివిధ రంగాలలో అవకాశాలు అన్వేషించి గరిష్టంగా ఐదు ఇంటర్న్ షిప్ లను ఎంపిక చేసుకోవచ్చని, ఇతర వివరాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1800 11 6090 లో సంప్రదించాలని జిల్లా పరిశ్రమల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# శ్రీపాల్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించినందుకు ఉపాధ్యాయ సోదరి సోదరులకు అభినందనలు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి మార్చి6)

మండల కేంద్రంలో ఒక సమావేశంలో టిఆర్టియు మండల అధ్యక్ష కార్యదర్శి బాలిన,వెంకటరెడ్డి, మంగీలాల్, మాట్లాడుతూ.. ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాలో 3తేదిన జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్లో సింగరేణి మండలంలో అత్యధిక మెజారిటీతో పింగళి శ్రీపాల్ రెడ్డిని గెలిపించిన ఉపాధ్యాయ అధ్యాపక సోదర సోదరీమణు అందరికీ టిఎస్ పిఆర్టియు సింగరేణి మండల కమిటీ పక్షాన కృతజ్ఞతలు అభినందనలు తెలియజేస్తున్నాము. ఎమ్మెల్సీ ఎన్నికలలో మా తోపాటు కష్టపడి పనిచేసిన మండల జిల్లా రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. మీరు మన పిఆర్టియు సంఘంపై ఉంచిన నమ్మకాన్ని నిలబెటు ట కుంటామని సంఘం ఎప్పుడు సభ్యులు నమ్మకాన్ని నిలబెడుతుందని ఈ సందర్భంగా తెలియ చేస్తున్నాము.

# దివంగత మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి 09 వ వర్ధంతి సందర్భంగా వారి ఘన నివాళి అర్పించిన

### :- ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ :- పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**వైరాసూర్యమేజర్ న్యూస్ః–**



దివంగత మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి 09 వ వర్ధంతి సందర్భంగా వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన లిగౌరవ ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ. స్వర్గీయ కీ.శే%. రాంరెడ్డి వెంకటరెడ్డి జిల్లా లో మంత్రిగా వుండి ప్రజల మన్ననులు పొందిన గొప్పనాయకుడు ప్రజా జీవితంలో అత్యంత కీలకమైన పాత్ర పోషించి అభివృద్ధి పథంలో ఖమ్మం జిల్లా ని సస్యశ్యామలం చేసిన గొప్ప నాయకత్వం కలిగిన వ్యక్తి అని కొనియా డారు అదే విధంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ. స్వర్గీయ రాంరెడ్డి వెంకటరెడ్డి పాత లింగాల గ్రామ సర్పంచ్ స్థాయి నుంచి ఎల్ ఎం బి డైరెక్టర్ డిసిసి ఉపాధ్యక్షులుగా మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మన్ననలు పొందిన గొప్ప నాయకుడని ఈ సందర్భంగా కొనియా డారు.. కార్యక్రవ ంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, మాజీ మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, సూరంపల్లి రామారావు, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, పాలేటి నరసింహారావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, ధర్నా రాజశేఖర్, ఆది ఆనందరావు, జవ్వాజి నాగరాజు, కోటేష్ నాయక్, తోటకూర గోపి, షేక్ జాన్ పాషా (గన్ను),ధరావత్ శంకర్ నాయక్, తెళ్ళూరి వీరయ్య, ఐఏఎస్ నాగేశ్వరరావు, మెరుగు వెంకటి, వాంకుడోత్ బిక్య, రామ్ లాల్, నారపోగు నాగరాజు, తదితర గార్లు పాల్గొన్నారు...

# చివర భూముల వరకు పంటలకు సాగునీటిని సరఫరా చేయాలి

### –అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



రైతులు సాగు చేసిన చివరి భూముల వరకు సాగర్ జలాలను సరఫరా చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. మంగళ వారం తహశీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాగార్జు నసాగర్ నుంచి కాలువల ద్వారా విడుదలవుతున్న సాగునీటిని పంట పొలాలకు అందేలా సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఐదో విడత సాగర్ జలాల విడుదల జరుగుతుందని ఆ నీటిని వృధా కాకుండా రైతులు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. రైతులకు ఏ మేరకు సాగునీరు అవసరం ఉందో వ్యవసాయ అధికారులు, ఇరిగేషన్ అధికారులు గుర్తించి పంటల అవసరాల మేరకు సాగునీటిని సరఫరా చేయాలన్నారు. రైతాంగం సాగునీటిని వృధా చేయకుండా అవగాహన కల్పించాలన్నారు. మండలంలో స్థలాల క్రమబద్దీకరణ కోసం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించి అర్హతలు పొందిన దరఖా స్తులను త్వరితగతిన గుర్తించాలన్నారు. ఈనెల 31 లోపు రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలు క్షేత్రస్థాయిలో ఎల్ఆర్ఎస్ కు సంబంధించిన దరఖాస్తులు పరిశీలన చేయాలన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రురావత్ రమాదేవి, మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్, ఇరిగేషన్ ఏఈలు రాజేష్, ఏడుకొండలు, ఆర్ఐలు గుగులోతు లక్ష్మణ్, రమాదేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే శాశ్వత పరిష్కారం కల్పిస్తాను-ఎమ్మెల్యే మట్ట

### – రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిన ఎమ్మెల్యే మట్ట.




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన శైలో బంకరును తొలగించాలని గ్రామస్తులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి నిర్లక్ష్య ధోరణి వలన కిష్టారం గ్రామ ప్రజలు శైలో బంకర్ వలన ప్రజలు అనారోగ్యపాలు అవుతున్నారు, వారికి త్వరలోనే శాశ్వత పరిష్కారం కల్పిస్తానని గ్రామస్తులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు,నరుకుళ్ళ రవి, మైనార్టీ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా శ్రీపాల్ రెడ్డి విజయం పట్ల కామేపల్లి పిఆర్టియు శాఖ హర్షం!

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



పిఎస్ కొమ్మినపల్లి పాఠశాలలో ఖమ్మం ,వరంగల్, నల్గొండ ఎమ్మెల్సీ శ్రీ పింగళి శ్రీపాల్ రెడ్డి గారి విజయోత్సవ సభ నిర్వహించటం జరిగినది. ఖమ్మం వరంగల్ నల్గొండ ఎమ్మెల్సీగా శ్రీ పింగళి శ్రీపాల్ రెడ్డి విజయం పట్ల పి ఆర్ టి యు టీఎస్ కామేపల్లి మండల శాఖ హర్షం వెళ్లబుచ్చినారు. ఈ విజయం సగటు ఉపాధ్యాయుని విజయంగా పేర్కొన్నారు. ఈ విజయంలో నామినేషన్ వేసిన దగ్గర నుండి ఓటింగ్ వరకు కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క పి ఆర్ టి యు రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు, సాధారణ కార్యకర్తలు అందరికీ పేరుపేరునా ధన్యవాదములు మరియు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయ సమస్యలు కేవలం పి ఆర్ టి యు ద్వారానే పరిష్కారం అవుతాయని నమ్మకం ఉంచిన ,ఉపాధ్యాయ లోకానికి ధన్యవాదములు తెలియజేసినారు. రాబోయే కాలంలో మరింత పట్టుదలతో ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పి.రాములు, ప్రధాన కార్యదర్శి టి. వెంకన్న, మండల అసోసియేషన్ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి .రాష్ట్రకార్యదర్శి బాలాజీ జిల్లా కార్యదర్శి హరి ప్రసాద్ .గౌరవాధ్యక్షులు జైభ మండల కార్యదర్శులు పవన్, మున్నా, మండల మహిళా కార్యదర్శి మాలిక, కుసుమకుమారి ,వనిత, సాంబశివరెడ్డి పాల్గొన్నారు.

# నేడే ఇంటర్ పరీక్షలు మొదలు...

**-పరీక్ష కేంద్రాలలో అన్ని ఏర్పాట్లతో సర్వం సిద్ధం**

**- పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ అమలు**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

2024 - 25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షలు బుధవారం, గురువారం ప్రారంభం కానున్నాయి. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల 518 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. పెనుబల్లి మండలంలో టేకులపల్లి మోడల్ స్కూల్, పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాలలో పరీక్షలు నిర్వహించనున్నారు. రెండు కేంద్రాలలో మొదటి సంవత్సరం 254, ద్వితీయ సంవత్సరం 264 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణకు అధికారులు రెండు పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సర్వం సిద్ధం చేశారు. 5, 6 తేదీలలో ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయని అధికారులు వెల్లడించారు. పెనుబల్లి జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో మొదటి సంవత్సరం 107, ద్వితీయ సంవత్సరం 110 మంది, టేకులపల్లి మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రంలో మొదటి సంవత్సరం 147, ద్వితీయ సంవత్సరం 154 మంది విద్యా ర్థులు పరీక్షలు రాయనున్నారు. ఈ రెండు పరీక్ష కేంద్రాల్లో మొదటి సంవత్సరం 254, రెండవ సంవత్సరం 264 ఇంటర్ విద్యార్థులు పరీక్షల్లో పాల్గొంటున్నారు. మండల పరిధిలో... పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 80 మంది, ద్వితీయ సంవత్సరం 80 మంది, టేకులపల్లి మోడల్ స్కూల్ నందు మొదటి సంవత్సరం 45, ద్వితీయ 58 మంది, కస్తూర్బా విద్యాలయం కళాశాల నుండి మొదటి సంవత్సరం 20, ద్వితీయ సంవత్సరం 20, అడవి మల్లెల కళాశాల నుండి మొదటి సంవత్సరం 69, ద్వితీయ సంవత్సరం 70, కుప్పెనకుంట్ల ఎస్సి వెల్ఫేర్ కళాశాల నుండి మొదటి సంవత్సరం 36, ద్వితీయ సంవత్సరం 36 మంది విద్యార్థులు పరీక్షలకు సిద్ధమయ్యారు. పెనుబల్లి జూనియర్ కళాశాల కేంద్రానికి సిఎస్ గా రత్నాకర్, డివో కుసుమ వసంత లు వ్యవహరించనున్నారు. పరీక్ష కేంద్రాలవద్ద 200 మీటర్లు పరిధిలో ఐదుగురు మించి గుమికూడదని 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ అమలు అవుతుందని పోలీస్ శాఖ హెచ్చరికలు జారీ చేసాయి.

## పనిచేసిన వారు ప్రజల మదిలో వుంటారు...బాగం

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేసిన వారు చనిపోయిన కానీ ప్రజల మదిలో ఎప్పుడు వుంటారని సిపిఐ పార్టీ జాతీయ సమితి సభ్యులు బాగం .హెమంతురావు అన్నారు.మండలంలోని తనికెళ్ళ గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ గడల.సీతారామయ్య 48వా వర్థంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.గ్రామ కార్యదర్శి యాస .వేంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో బాగం. హేమా ంతు రావు పాల్గొని మాటడినారు.ముందుగా సీతారామయ్య స్థూపం వద్ద పార్టీ శ్రేణులత కలిసి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో పార్టీ స్థాపించి ఎందరికో ఆదర్శంగా వున్న ఆయనను స్మరిస్తూ ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఎగురవేశారు.ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో బాగం మాట్లాడుతూ...పార్టీ నిర్మించి ప్రజల పక్షాన పోరాడేవాడని ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి ప్రతినిత్యం ప్రజల మధ్యే వుండేవార్ని ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ఆశయాల సాధనకై ప్రతి కార్యకర్త పనిచేస్తేనే సీతారామయ్య ఆత్మకు శాంతి వుంటుందన్నారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు యర్ర.బాబు,పీవీ రావు,మాజీ సర్పంచ్ గడల.సీతారామయ్య, కొణపర్తి. కృష్ణమూర్తి, తమ్మిశెట్టి.వేంకటేశ్వర్లు, గడల.భాస్కర్ రావు,శ్రీనివాసరావు,స ర్ణ.రమేష్,రత్తయ్య,పొట్లపల్లి.వెంకన్న,డాక్టర్ శ్రీను,పుల్లయ్య,ఛాట్ల.భాస్కర్ రావు,రామారావు,శాంతకుమారి,నాగరాజు,లక్ష్మణ్ పాల్గొన్నారు.

## తుళ్లూరు దంపతులచే ఘనంగా యాగశాల పూజలు

**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-**



వకుళా మాత స్టేడియం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం తుళ్లూరు కోటేశ్వరరావు నిర్మల కుమారి దంపతులు నూతనంగా నిర్మించిన గృహం వద్ద తెల్లవారు జామున 4:32 నిమిషాలకు మంగళ వాయిద్యముల నడుము మామిడి తోరణ అలంకరణతో యాగశాల ప్రవేశ కార్య క్రమం ప్రారంభించారు.గణపతి పూజ, పుణ్య హోచనం, రక్షాబంధనం, ఋత్విగరణం,పంచగవ్యప్రాసన,భూశుద్ధి,స్థలశుద్ధి అఖండ దీపస్థాపన, సర్వతో భద్ర- బ్రహ్మాది మండప స్థాపనం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం పూర్ణాహుతి, వాస్తు పూజ ఋత్వికులు వకుళ మాత స్టేడియం నిర్మాణదాత తుళ్లూరు కోటేశ్వరరావు,నిర్మల కుమారి దంపతులచే నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం నిర్వహించారు ఈ పూజా కార్యక్రమాల్లో జమలాపురం గ్రామస్తులు భక్తులు వందలాదిగా పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి గెలుపు

**- మధిర పిఆర్టియు టీఎస్ శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ**

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



ఉమ్మడి నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ స్థానంలో పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థి పింగిళి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించిన సందర్భంగా మధిర పి ఆర్ టి యు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా విజయోత్సవాలు జరుపుకున్నారు. వైయస్సార్ సెంటర్ నుండి తెలుగు తల్లి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాణాసంచి పేల్చి మిఠాయిలు పంచుకున్నారు.నిన్న జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు హెూరాహెూరీగా సాగిన విషయం విధితమే పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డి రెండో ప్రాధాన్య ఓట్లతో గెలుపొందారు. యూటీఎఫ్‌నకు చెందిన సిటింగ్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి రెండో స్థానంలో నిలిచారు. గెలుపు కోసం 11,281(50శాతం) ఓట్లు సాధించాల్సి ఉండగా మొదటి ప్రాధాన్య ఓట్లలో అత్యధికంగా పింగిళి శ్రీపాల్‌రెడ్డికి(పీఆర్టీయూటీఎస్) 6,035 ఓట్లు వచ్చాయి. గెలుపునకు అవసరమైన వాటికంటే 5,246 తక్కువగా వచ్చాయి. దీంతో రెండో ప్రాధాన్య ఓట్ల లెక్కింపు మొదలుపెట్టి దిగువ నుంచి ఎలిమినేషన్ ప్రక్రియ చేపట్టారు. ద్వితీయ ప్రాధాన్య ఓట్ల లెక్కింపులో శ్రీపాల్‌రెడ్డికి 13,969 ఓట్లు లభించడంతో ఆయనను విజేతగా ప్రకటించారు.

## రాంరెడ్డి వెంకటరెడ్డి సేవలు మరవలేనివి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి సేవలు మరవలేనివి అని కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు పేర్కొన్నారు.రాంరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహం కు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో ఎనలేని అభివృద్ధి చేశారని అన్నారు.అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడ్డ గొప్ప నాయకుడు అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని,బీసీ సెల్ జిల్లా ఉపాధ్యాక్షుడు బోయిన వేణు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరించాలి

**-స్థాయిని పెంచాలి... సౌకర్యాలు కల్పించాలి**

**-సిపిఐ మండలం కార్యదర్శి యంగల**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరించాలని సిపిఐ మండల కార్యదర్శి ఆనందరావు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలోని ముదిగొండ, ఎర్రుపాలెం మండల కేంద్రాల్లో 50 పడకల ఆసుపత్రులు మంజూరు చేస్తూ, ఒక్కో ఆసుపత్రి నిర్మాణానికి రూ.22 కోట్లు ఖర్చు చేయనున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసిందన్నారు. అదేవిధంగా బోనకల్ లోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరించాలని కోరారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకే అందుబాటులో ఉంటున్నాయని, రాత్రిపూట వైద్య సేవలు అందుబాటులోకి లేకపోవడంతో అనారోగ్య బారిన పడిన వృద్ధులు, చిన్నారులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా బోనకల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరించి, సౌకర్యాలు కల్పించాలని అఖిలపక్ష పార్టీలు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుందని, ఇప్పటికైనా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ చూపి బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు జక్కుల రామారావు, ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

## తోటి టైలర్‌కి ఆర్థిక చేయూత

**- అందించిన పెనుబల్లి మండల టైలర్ లు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



టైలర్ మిత్రుడికి తోటి టైలర్ మిత్రులు అండగా నిలిచి సహాయం అందించారు. పెనుబల్లి మండలం లింగగూడెం గ్రామానికి చెందిన టైలర్ జినుగు నరసింహారావు అమ్మ నరసమ్మ సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండలంలోని టైలర్లు తమ తోటి టైలర్ జిలుగు నరసింహారావుని ను లింగగూడెం గ్రామంలో కలిసిరూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో పానేం నాగేశ్వ రావు, స్వర్గం సత్యనారాయణ, బుర్రి వెంకటేశ్వర్లు, షేక్ గౌస్, సుబ్బారావు, ప్రసాద్, సత్యనారాయణ రోజీ, నారుమళ్ళ రత్నాకర్, శ్రీను, చిట్టి మొదల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్టియు అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి విజయం పట్ల హర్షం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పిఆర్టియు అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి విజయం పట్ల పి ఆర్ టి యు ఖమ్మం అర్బన్ మండలం అధ్యక్ష కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు ,బి రవి కిరణ్ హర్షం వెలిబుచ్చారు .ఈ విజయం సగటు ఉపాధ్యాయుడి విజయం గా పేర్కొన్నారు .ఈ గెలుపులో నామినేషన్ వేసిన దగ్గర నుండి అహర్నిశలు కష్టపడిన ప్రతి ఒక్క పి ఆర్ టి యు రాష్ట్ర జిల్లా మండల బాధ్యులకు అదే విధంగా ప్రతి ఒక్క ప్రాథమిక సభ్యులకు పేరుపేరునా ధన్యవాదములు ,కృతజ్ఞతలు తెలిపారు. ఈ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించగలిగే సంఘం కేవలం పి ఆర్ టి యు నే అని మరొకసారి రుజువైందని తెలిపారు .రాబోయే కాలంలో మరింత బాధ్యతతో పనిచేసే పెండింగ్లో ఉన్న అనేక సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో నాయకులు పారుపల్లి వెంకటేశ్వర్లు ,గోపాలస్వామి ,సత్యనారాయణ ,రంగారావు ,దర్గయ్య ,మరీదు రాములు ,అచ్యుతరావు ,మురళీకృష్ణ ,నవీన్ ,ఫరీదా బేగం ,వెంకట కుమారి సునీత ,ధనలక్ష్మి, జి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన మాజీ మంత్రి స్వర్గీయ వెంకటరెడ్డి

**-ఎంపీ బలరాం నాయక్ ఎమ్మెల్యే కనకయ్య**

**కామేపల్లిసూర్య మేజర్ న్యూస్**

బడుగు బలహీన వర్గాల హృదయాల్లో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి చెరగని ముద్ర వేశారని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. వెంకట్ రెడ్డి 9 వ వర్ధంతిని మంగళవారం కొత్త లింగాల క్రాస్ రోడ్ లోని ఆయన విగ్రహం వద్ద నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో వారు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలను తన ఏ జెండా గా చేసుకుని ప్రజలతోనే గడిపేవాడని అన్నారు. లంబాడీల తండాల్లో మౌలిక వసతుల కల్పనకు విశేషంగా కృషి చేశారని లంబడి వెంకన్నగా గిరిజన ప్రజలు పిలుసుకున్నారని వారు చెప్పారు. అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవటం బాధాకరమని ఆయన ఆశయాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముందు తీసుకెళ్లాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి వివరించాలని కోరారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ నేతలు అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు. దాన్ని గాడిలో పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పట్ల వివక్షత చూపుతోందని ఆ విధానాన్ని మార్చుకొని అధిక నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,



జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్, స్వర్గీయ వెంకట్ రెడ్డి సోదరులు రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, కృష్ణ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామ్ రెడ్డి చరణ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నంద్యాల రవీందర్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సుజాత మంగీలాల్, కామేపల్లి, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్లు పుచ్చకాయల వీరభద్రం, హనుమంతరావు, సుజాతనగర్ మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి శేఖర్ ,బల్లెపల్లి మాజీ సర్పంచ్ భాషా, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ బొందయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, రాంరెడ్డి జగన్నాథరెడ్డి, గబ్రు నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినంగా శిక్షిస్తాం!

**-ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి**

**-పండితాపురం గ్రామ వాసులకు కౌన్సిలింగ్**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఈనెల 8 నుండి నిర్వహించనున్న శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు శాంతి యుత వాతావరణంలో నిర్వహించాలని ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని తాళ్ల గూడెం గ్రామంలో కామేపల్లి పోలీస్ స్టేషన్ నందు మంగళవారం పండితాపురం గ్రామానికి చెందిన రాజకీయ నాయకుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కళ్యాణ వేడుకలు రాజకీయ పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా నిర్వహించాలని పేర్కొన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఘర్షణలకు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 2000 సంవత్సరం నుండి 2025 సంవత్సరం వరకు వివిధ కేసుల్లో ఉన్న వ్యక్తులు చిన్న అలజడి సృష్టించిన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, కామేపల్లి ఎస్సై సాయికుమార్, పోలీస్ సిబ్బంది, పండితాపురం గ్రామానికి చెందిన రాజకీయ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చివర భూముల వరకు పంటలకు సాగునీటిని సరఫరా చేయాలి

**– అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

రైతులు సాగు చేసిన చివరి భూముల వరకు సాగర్ జలాలను సరఫరా చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. మంగళ వారం తహశీల్దార్ కార్యాల యాన్ని ఆయన సందర్శించారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాగార్జునసాగర్ నుంచి కాలువల ద్వారా విడుదలవుతున్న సాగునీటిని పంట పొలాలకు అందేలా సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఐదో విడత సాగర్ జలాల విడుదల జరుగుతుందని ఆ నీటిని వృధా కాకుండా రైతులు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. రైతులకు ఏ మేరకు సాగునీరు అవసరం ఉందో వ్యవసాయ అధికారులు, ఇరిగేషన్ అధికారులు గుర్తించి పంటల అవసరాల మేరకు సాగునీటిని సరఫరా చేయాలన్నారు. రైతాంగం సాగునీటిని వృధా చేయకుండా అవగాహన కల్పించాలన్నారు. మండలంలో స్థలాల క్రమబద్ధీకరణ కోసం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించి అర్హతలు పొందిన దరఖాస్తులను త్వరితగతిన గుర్తించాలన్నారు. ఈనెల 31 లోపు రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలు క్షేత్రస్థాయిలో ఎల్ఆర్ఎస్ కు సంబంధించిన దరఖాస్తులు పరిశీలన చేయాలన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రురావత్ రమాదేవి, మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్, ఇరిగేషన్ ఏఈలు రాజేష్, ఏడుకొండలు, ఆర్ఐలు గుగులోతు లక్ష్మణ్, రమాదేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్రైస్తవులు ఏది కావాలంటే అది తినండి

**-త్యాగం కడుపులో కాదు హృదయములో ఉండాలి**

**-వృద్ధాప్యంలో ఉన్న వారిని ఆదుకోండి**

**-పోప్ ఫ్రాన్సిస్ ప్రపంచ క్రైస్తవులకు ఉపవాస ప్రారంభ సందేశం**

**-ఏసుక్రీస్తు సందేశం ప్రపంచ మానవాళికి శుభదినం**

**-నేటి నుండి విభూది బుధవారం**

**-క్రైస్తవులకు ఉపవాస దీక్షలు ప్రారంభం**

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**



మార్చి 4 ఖమ్మం నగరం ప్రపంచ మానవాళి కోసం క్రీస్తు పొందిన దెబ్బల చేత ప్రపంచ మానవాళికి విముక్తిక్రీస్తు సిద్ధాంతం ప్రపంచ బడుగులకు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి ప్రభువైన యేసుక్రీస్తు ఆయన చూపించిన ప్రేమే ఈ ప్రపంచానికి ఒక వెలుగు ఆయన చూపించిన ప్రేమ కరుణ జాలి దయ నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించండి అని ఒక సందేశమిచ్చిన ప్రభువైన ఏసుక్రీస్తు ప్రపంచ మానవాళికి ఒక శుభదినం నేటి నుండి ప్రపంచ క్రైస్తవులకు ఉపవాస దీక్షలు ప్రారంభం నేటి నుండి రోమ్ నగరం వాటికన్ సిటీ నుండి పోప్ ఫ్రాన్సిస్ ఒక సందేశమిస్తూ నీకోసం మీ కుటుంబం కోసం ఏదైనా తినవచ్చు, త్యాగం కడుపులో కాదు హృదయంలో ఉండాలి వృద్ధాప్యంలో ఉన్న వారిని ఆదుకోండి ప్రపంచ మానవుల కోసం పోప్ ట్రాన్సిస్ సందేశం ఇచ్చారు కనుక నేటి నుండి క్రైస్తవులకు ఉపవాస దీక్షలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ మానవా ళికి పోప్ ఫ్రాన్సిస్ సందేశం ఇచ్చారు.

## మాల మాదిగలు ఐక్యంగా ఉంటే తెలంగాణ రాష్ట్రాన్ని శాసించవచ్చు

**-సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎన్నికైన జాన్ వెస్లీ కి అభినందనలు**

**-తెలంగాణ మాల మహానాడు అధ్యక్షులు తల్లమల్ల హసేన్**



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

మార్చి 4 ఖమ్మం నగరం తెలంగాణ రాష్ట్రంలో సిపిఎం పార్టీ అనేక హాట్ పోటులు ఎదురై చివరకు దిక్కు లేక ఒక దళితుడిని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకోవడం అభినందనీయం ఈ తరుణంలో తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో ఉన్న దళితులంతా మాల మాదిగలు ఐక్యమత్యంగా ఉండి మన హక్కుల కోసం రాజ్యాధికారం కోసం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో దళితులంతా ఒక తాటిపైకి వచ్చి మనం అంబేద్కర్ వారసులమని చెప్పుకునే విధంగా అన్ని ఇతర సంఘాలు దళిత కులాలు అగ్రకుల నాయకులు ఆడిస్తున్న నాటకంలో భాగమే వర్గీకరణ దీనిని మనము అందరం కలిసికట్టుగా ఉండి దళితుల ఐక్యత కోసం పాట పడే విధంగా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్రంలో మాల మాదిగలు ఐక్యంగా ఉండి మన హక్కులు సాధించేవరకు అనేక పోరాటాలు చేయాలని తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు తల్లమల్ల హసేన్ ఆవేదన వ్యక్తం చేశారు.ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్ర సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన జాన్ వెస్లీ కి తెలంగాణ మాల మహానాడు తరపున నా ప్రత్యేక అభినందనలు.

### పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎస్ ఐ హరిత



**కల్లూరు మార్చి 4 (సూర్య న్యూస్):**

స్టేషన్ హౌస్ ఆఫీసర్ డి హరిత మండలంలోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి పకడ్బందీగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇంటర్మీడియట్, ఎస్ ఎస్ సి ,ఇతర పోటీ పరీక్షలు ఉన్నందున పరీక్షా కేంద్రాల సరి హద్దులలో మద్యం కానీ అసాంఘిక కార్యక్రమాలు కానీ, పలు ప్రార్థన మందిరాలలో రాత్రి వేళలో అత్యధిక సౌండ్ తో సౌండ్ సిస్టములు పెట్టకూడదని కోరారు. వివాహ ఊరేగింపులలో ఇతర వేడుకలలో డీజే సౌండ్స్ పెట్టి విద్యార్థులకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు, సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగించే డీజే సౌండ్స్ ను నడిపే ఆపరేటర్లపై, డీజే ల యజమానులపై, వేడుకల కోసం డీజే సౌండ్స్ ని మాట్లాడుకునే వారిపై కేసులు నమోదు చేసి, డీజే లని సీజ్ చేసి, వారిని జైలు కి పంపబడును.కావున డీజే సౌండ్స్ నిర్వాహకులు, వేడుకలు జరుపుకునే వారు పై విషయమును దృష్టిలో పెట్టుకొని ఎటువంటి వేడుకలకు డీజే సౌండ్స్ పెట్టకుండా విద్యార్థులకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు, సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగించవద్దని ఆమె అన్నారు.

### పాలేరు లైన్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణ...

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..**



పాలేరు విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ గా మసున క్రిష్ణ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. పల్లెగూడెం లైన్మెన్ గా పనిచేస్తున్న మసున క్రిష్ణ పాలేరు లైన్ ఇన్స్పెక్టర్ బదిలీ అయ్యారు. మంగళవారం విద్యుత్ శాఖ ఏఈ తావూరియా ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. విద్యుత్ తోటి సిబ్బంది ఘన స్వాగతం పలికారు. పల్లెగూడెం, ఖమ్మం రూరల్ పట్టణ ప్రాంతములో విద్యుత్ సమస్యలను అధిగమించేందుకు కృషి చేశానని తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మారని అధికారుల తీరు...

## -బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....

ఎంత చెప్పినా, ఎంత మొర పెట్టుకున్న అధికారుల తీరులో మాత్రం మార్పు రావటం లేదు.ఇందుకు మండలం లోని తుర్కగూడెం - కిష్టాపురమ రహదారి మరొకసారి అధికారుల నిర్లక్ష్యానికి చిరునామా అవుతుంది.గతంలో సీసీ రోడ్లు నిర్మాణంలో, భవన నిర్మాణం పనులు లో వాడిన ఇసుక కంటే మరింత దారుణంగా ఉంది ఇక్కడ వాడుతున్న ఇసుక.. స్థానిక నాయకులు తో కలిసి రోడ్డు నిర్మాణం లో భాగంగా నిర్మిస్తున్న కల్వర్ట్ నిర్మాణం పనులు అత్యంత నాసిరకంగా ఉన్నాయి. వందకు వందశాతం నిర్మాణంలో వాడుతున్న ఇసుక, ఎటువంటి నాణ్యత లేకపోగా,అది మొరాం కంటే దారుణంగా ఉంది. ఇంచు మించు మట్టి కు అటు ఇటూ గా ఉంది.అలాంటి దానిని కల్వర్టు నిర్మాణంలో ఎలా వాడుతున్నారో సంబధిత అధికారులు తెలియచేయాలి.అధికారుల పర్యవేక్షణ లేకపోవటం ప్రజలకు శాపంగా మారుతోంది.కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజా ధనం లెక్కకు మించి వృధా అవుతుంది.అధికారులు , కాంట్రాక్టర్ల తో కలసి కుమ్మక్కు అయ్యారు అనిపిస్తుంది అక్కడ నిర్మాణాలు చూస్తుంటే.ఈ రోజు కొన్ని పత్రికల్లో డి ఇ గారి వివరణ ఇస్తూ అక్కడ నిర్మాణాలు ఆపి, ఇసుక మార్చి నాణ్యత తో నిర్మాణం చేపడుతము అని చెప్పిన మాటలు నీటి మూటలు గా మిగిలాయి...స్వయంగా మంత్రి గారి నియోజకవర్గంలో నిర్మాణాలు ఇలా ఉంటే మిగిలిన ప్రాంతాలలో పరిస్థితి ఊహించుకోవచ్చు. మంత్రి గారు ఇప్పటికైనా స్పందించి సంబంధిత





అధికారులపై మరియు కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలని కోరుచున్నాము. అదేవిధముగా మరెక్కడా ఇటువంటి నాసిరకం నిర్మాణంలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుచున్నాము కార్యక్రమం లో స్థానిక నాయకులు పిట్టల వేణు,గుండా విజయ్ పాల్ రెడ్డి, దామళ్ళ కోటి తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

## -డిఎంఅండ్ హెచ్వోకు మహిళా సంఘాల వినతి

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్ :

చింతకాని మండల పరిధిలోని కోదుమూరు గ్రామంలో లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడుతున్న వ్యక్తులను కఠినంగా శిక్షించాలని ఎన్ఎఫ్ఐ డబ్ల్యు, పివోడబ్ల్యు మహిళా సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కళావతి బాయి వినతికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల నేతలు మాట్లాడుతూ మనోజ్, చారి, కాత్యాయిని అనే వ్యక్తులు కాసులకు కక్కుర్తి పడి లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని వారు ఆరోపించారు. వరంగల్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన పలువురు గర్భిణీలకు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ ఆడ శిశువైతే గర్భస్రావం చేస్తున్నారని వారు తెలిపారు. అనైతిక చర్యలకు పాల్పడుతున్నారని వారిని కఠినంగా శిక్షించాలని దీని వెనక ఉన్న సూత్రదారులు, పాత్రధారులపై కేసులు నమోదు చేసి నిష్పాక్షపాతంగా విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం



ఉదాసీన వైఖరిని అవలంభిస్తే ఆందోళన ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ఇటువంటి లింగ నిర్ధారణ పరీక్షల కారణంగా భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఎన్ఎఫ్ఐడబ్ల్యు నాయకులు పోటు కళావతి, ఏపూరి లతాదేవి, తాటి నిర్మల, సిహెచ్ సీతామహాలక్ష్మి, సిహెచ్ శిరోమణి, ఎ. మంగతాయి, పి. ఝాన్సీ తదితరులు ఉన్నారు.




మంగళవారం ఐసిడిఎస్ ఉద్యోగుల తో సమావేశం లో పాల్గొన్న ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు కార్యదర్శి కొణిదెన శ్రీనివాసరావు

# టాటా ఏసీ వాహనంలో ACలు, కూలర్లు దగ్ధం

వైరా/ ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్

టాటా ఏసీ వాహనంలో ఏసీలు కూలర్లు దగ్ధం ఏన్కూరు మండల పరిధిలోని జన్నారం క్రాస్ రోడ్డు వద్ద ఖమ్మం నుంచి వస్తున్న కూలర్లు ఏసీలు గల టాటా ఏసీ వాహనం లో మంటలు చెలరేగటంతోటాటా ఏసీ పూర్తిగా దగ్ధమైంది స్థానికుల సమాచారం తో అక్కడికి చేరుకున్న ఫైర్ మంటలను అదుపు చేశారు ఈ ఘటన సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది



# బౌద్ధక్షేత్రంను సందర్శించిన బౌద్ధభిక్షువులు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

స్థానిక దక్షిణ భారతదేశంలో కెల్లా అతిపెద్దదైన బౌద్ధక్షేత్రం ను మంగళవారం బౌద్ధ భిక్షువులు సద్దా రక్కితా, బిక్షు ప్రజ్ఞానందాలు సందర్శించారు.బౌద్ధక్షేత్రం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేశంలో బౌద్ధులపై రాజ్యంగానికి విరుద్ధంగా జరుగుతున్న చర్యలను వారు ఖండించారు.హిందు,బౌద్ధ ప్రతినిధులతో గతంలో ఏర్పాటు చేసిన కమిటీలను ఇటీవల రద్దు చేసిందని అన్నారు.మహాబోధి, మహావిహార నిర్వహణ న పూర్తిగా బౌద్ధ భిక్షువులతో కూడిన కమిటి కి అప్పగించాలని డిమాండ్ చేశారు.బౌద్ధక్షేత్రం లో జరుగుతున్న బ్రాహ్మణ పూజారుల కత్రువుల ను నిషేధించాలనే అభ్యర్థనలు వ్యక్తమవుతున్నాయని అన్నారు.ప్రాచీన బౌద్ధ కట్టడాలను పరిరక్షించి, ఆధ్యాత్మిక కేంద్రాలు గా అభివృద్ధి చేయాలని మరియు స్థానిక బౌద్ధులను నిర్వహణలో భాగస్వామ్యులు చేయాలని కోరారు.బౌద్ధ సంప్రదాయాల పరిరక్షణకు తోడ్పాడాలని కోరారు. కార్యక్రమంలో బౌద్ధ ఉపాసకులు వంగూరి ఆనందరావు, పగిడి కత్తుల ఈదయ్య,వెంకట్,వెంకన్న,కె వెంకటేశ్వర్లు,తోళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఖండించండి

## -మినీ అంగన్వాడి టీచర్ల జీతాలను వెంటనే వేయాలి.

## -సిఐటియు ఖమ్మం త్రీ టౌన్ కన్వీనర్ యర్రా మల్లికార్జున్ డిమాండ్.

ఖమ్మం (సూర్య బ్యూరో):

అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఖండించండి మినీ అంగన్వాడీల జీతాలను వెంటనే వేయాలి అని సిఐటియు ఖమ్మం త్రీ టౌన్ కన్వీనర్ యర్రా మల్లికార్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈరోజు అంగన్వాడీల హక్కుల కోసం హైదరాబాదు పిలుపుమేరకు అంగన్వాడీ టీచర్లు హైదరాబాదు వెళ్ళటానికి సిద్ధమైన అంగన్వాడీ టీచర్లను పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సిఐటియు త్రీ టౌన్ కన్వీనర్ యర్రా మల్లికార్జున్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి అంగన్వాడీ టీచర్లను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు 3 టౌన్ కన్వీనర్ యర్రా మల్లికార్జున్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మినీ అంగన్వాడీ టీచర్లను మెయిన్ అంగన్వాడీ టీచర్లగా గుర్తిస్తామని మెయిన్ టీచర్లకు ఇచ్చే జీతాలను చెల్లిస్తామని అలాగే ఆయాలను కూడా పెడతామని ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగింది ఆ హామీకి విరుద్ధంగా ఇప్పుడు వాటి కేటాయింపులు జరగడమే కాకుండా పది నెలల నుండి జీతాలు కూడా వేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుంది దానికి నిరసనగా అంగన్వాడీ టీచర్లు నిరసన తెలుపడం కోసం తమ హక్కులు సాధన చేయడం కోసం ప్రజావాణిలో మెమోరాండం ఇవ్వడానికి వెళుతున్న టీచర్లను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో పెట్టడం జరిగింది వెంటనే వారిని విడుదల చేసి వారి హక్కుల కోసం పోరాటం చేస్తున్నారు ఆ హక్కులను తీర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.